
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వికారాబాద్

శనివారం 19 ఆగస్టు 2017 | 20



రూ.87కోట్లతో

చేప పిల్లల పంపిణీ

జిల్లాలో 93 మత్స్య సహకార సొసైటీల సభ్యులకు రూ.87కోట్లతో 94.36 లక్షల చేప పిల్లలను వంద శాతం సబ్సిడీపై ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్టు మంత్రి మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మోమిన్‌పేట నందివాగు ప్రాజెక్టు వద్ద జిల్లా స్థాయి మత్స్య సహకార సదస్సు నిర్వహించారు.

7



సెమినార్‌లో ప్రసంగిస్తున్న రాష్ట్ర జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం

రాబోయే ఎన్నికల్లో

ఎమ్మెల్యేలను నిలదీయండి

- ఇప్పటి వరకు ఏం పీకావ్.. గెలిచాక ఏం పీకుతావ్ అంటూ ప్రశ్నించండి
- ప్రభుత్వంలో మార్పు మనమే తీసుకురావాలి
- దసరా తర్వాత ఉద్యోగాల కోసం హైదరాబాద్‌లో భారీ సభ..
- రాష్ట్ర జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం

20

‘ఆసరా’కు

సమ్మె పోటు

‘ఆసరా’ పింఛన్ల పంపిణీకి గ్రామీణ తపాలా సిబ్బంది నిరవధిక సమ్మె అవరోధంగా మారింది. జిల్లాలో చాలా వరకు ఆసరా పింఛన్ల పంపిణీ తపాలా కార్యాలయాల ద్వారా జరుగుతున్నాయి. కాగా సిబ్బంది నిరవధిక సమ్మెతో ఎప్పుడు పింఛన్ డబ్బులు చేతికందుతాయోనని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. డిమాండ్ల సాధన కోసం తపాలా సిబ్బంది ఈనెల 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తుండడంతో పింఛన్ డబ్బుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

- గ్రామీణ తపాలా సిబ్బంది నిరవధిక సమ్మెతో పంపిణీకి అవరోధం
- పింఛన్ల కోసం లబ్ధిదారుల ఎదురు చూపులు
- పట్టణ ప్రాంతాల్లో బ్యాంకు ఖాతాల్లోకి పింఛన్ డబ్బులు
- ఇప్పటి వరకు రూ.20 లక్షల వరకు పంపిణీ
- తపాలా సిబ్బంది సమ్మె విరమిస్తేనే గానీ డబ్బులు చేతికందని వైనం
- పోస్టాఫీసుల చుట్టూ ప్రదక్షిణలు
- పంపిణీకి ముంచుకొస్తున్న గడువు..



7లో



ఎంఆర్ టీకాలను వేయించకుండానే పిల్లలను తీసుకెళుతున్న తల్లిదండ్రులు

పుకార్లు షికారు..

మీజిల్స్ రుబెల్లా టీకాలు నిరాకరించిన తల్లిదండ్రులు

సోషల్ మీడియాలో వచ్చిన వదంతులతో ఆందోళన

టీకాలు వేయించుకోకుండానే

పాఠశాల నుంచి పిల్లలను తీసుకెళ్లిన వైనం

40 మంది విద్యార్థులు టీకాలకు దూరం

ఆలంపల్లి ఉర్దూ మీడియం పాఠశాలలో ఘటన

7

540 కోట్లు వచ్చేనా?

- నిధుల కొరతతో జడ్పీ విలవిల
- రూ. 5కోట్లకుపైగా లోటు బడ్జెట్
- సీనరేజ్ నిధులు ఇవ్వని సర్కార్
- అభివృద్ధి పనులకు ఆటంకం
- అత్యవసర నిధులు సర్దుబాటు
- నేడే జడ్పీ సర్వసభ్య సమావేశం

వివరాలు 20లో



● గోమాతకు సీమంతం..



20

కేసీఆర్‌ది కుటుంబ పాలన

- సిరిసిల్లలో ఇసుకమాఫియా
- అడ్డుకోబోతే దాడులు చేస్తున్నారు
- ఆ శాఖ మంత్రి ఇలాఖాలోనే ఇంతదారుణమా..
- కుటుంబ పాలన అంతమొందించే సమయం ఆసన్నమైంది
- కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఎమ్మెల్యే డీకే.అరుణ

20లో



సమావేశంలో మాట్లాడుతున్న డీకే.అరుణ

నేటి నుంచి జాతీయ స్థాయి లగోరి క్రీడలు..

8లో

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

అడవి పందులు వచ్చేస్తున్నాయ్.. రైతన్నలూ జాగ్రత్త!

● యాజమాన్య పద్ధతులు పాటించండి
● మొక్కజొన్న పంటను రక్షించుకోండి
● రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారి గీత



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : మన జిల్లాలో అడవి పందుల బెడద చాలా అధికంగా ఉంది. అడవి పందులు పంట పొలాల్లోకి రావడానికి ముఖ్య కారణం అడవుల్లో చెట్లు నరికివేయడం, చిన్నచిన్న కుంటలు, చెరువులు క్షీణించడంతో అడవి పందులు ఊళ్లమీద పడుతున్నాయి. పందులు పంటలపై దాడులు చేస్తున్నాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పెట్టుబడిని కోల్పోతున్నారు. అప్పుల ఊబిలోకి నెట్టుకుపోతున్నారు. రైతులు విత్తనాలు వేసే దశ నుంచి గింజలు గట్టిపడే దశ వరకు వరి, జొన్న, మొక్కజొన్న తదితర పంటలను అడవి పందులు ఎక్కువగా నాశనం చేస్తున్నాయి. అడవి పందుల బారి నుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులు అనేక పద్ధతులు పాటిస్తున్నారు. ప్రస్తుతం మొక్కజొన్న పంట చేతికొచ్చే దశలో ఉంది. ఇప్పటికే జిల్లాలో అడవి పందులు కొన్నిచోట్ల తమ ప్రతాపాన్ని చూపుతున్నాయి. అడవి పందుల బెడద నుంచి మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు రైతన్నలు యాజమాన్య పద్ధతులను పాటించాలి. అడవి పందుల నుంచి మొక్కజొన్న పంటలను కాపాడుకునేందుకు చాలా మంది రైతులు ఎన్నో ప్రయోగాలు చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న పంట వేసుకున్న రైతులకు పంట చేతికి వచ్చే దశలో ఉంది. గత ఏడాదిని పోల్చుకుని చూస్తే ఈసారి మొక్కజొన్న పంట విస్తీర్ణం అధికంగానే ఉంది. గత ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణం 5280 హెక్టార్లు కాగా 1056 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేశారు. ఈసారి సాధారణ విస్తీర్ణం 50834 హెక్టార్లు కాగా, 36985 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేశారు. మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు పంట పొలం చుట్టూ ఒక అడుగు దూరంలో జీఐ తీగను భూమికి ఒక అడుగు ఎత్తులో, 3 వరుసల్లో కట్టినట్లయితే కంచెలా ఉండి అడవి పందులు పంట పొలంలోకి వెళ్లకుండా నిరోధిస్తాయి. ఈ జీఐ తీగ ప్రహరీకి అక్కడక్కడా ఉచ్చులు ఏర్పాటు చేస్తే అడవి పందులు వాటిలో చిక్కుని పంట పొలాల్లోకి వెళ్లవు. అలాగే కందకం తవ్వే పద్ధతి ద్వారా కూడా పందులను నివారించుకోవచ్చు. పంట పొలం చుట్టూ ఒక అడుగు దూరంలో గట్ల వెంబడి రెండు అడుగుల వెడల్పు, ఒకటిన్నర అడుగుల లోతైన కందకాలను తవ్వినట్టయితే అడవి పందులు పొలంలోకి ప్రవేశించవు. అదేవిధంగా రసాయనిక పద్ధతుల ద్వారా కూడా పందుల బారి నుంచి పంటను కాపాడుకునేందుకు అవకాశముంది. 200 గ్రాముల ఫోరేట్ గుళికలు ఒక కిలో ఇసుకలో కలిపి గుడ్డ సంచిలో కానీ, ప్లాస్టిక్ సంచిలో కానీ మూటగా కట్టి, చిన్న రంధ్రాలు చేసి, పంట చుట్టూ ఒక అడుగు దూరంలో కర్రలు 3 మీ.కు ఒకటి చొప్పున నాటాలి. 60-100 సెం.మీ.ల ఎత్తులో ఈ సంచులు వాటికి కట్టాలి. గాలి ద్వారా ఫోరెట్ గుళికలు వాసన పసిగట్టకుండా చేయడం వల్ల పందులు దూరం నుంచే వెనుకకు వెళ్లిపోతాయి. కుళ్లిన కోడిగుడ్ల ద్రావణం పంట పొలం చుట్టూ పిచికారీ చేస్తే పందులు పంట పొలాల వైపుకు రాకుండా ఉంటాయి. ఇవే కాకుండా మరిన్ని విధాలను కూడా ఉపయోగించుకోవచ్చు. కిరోసిన్ ద్రావణంలో ముంచిన కాటన్ నవారును పంట చుట్టూ 3 వరుసల్లో కట్టడం వల్ల పందులు పంట వైపుకు రాకుండా ఉంటాయి. ఎడోడాన్ మందును ఒక లీటరు చొప్పున 75-100 లీటర్ల నీటిలో కలిపి పొలం చుట్టూ గట్లమీద పిచికారీ చేయాలి. ఇలా చేయటం వల్ల పందులు వాసనకు పంట వైపుకు రాకుండా ఉంటాయి. అలాగే సోలార్ ఫెన్సింగ్ విధానం ద్వారా పంటను కాపాడుకునేందుకు వీలుంది. సోలార్ ఫెన్సింగ్ (సౌరశక్తి) కంచెను ఏర్పాటు చేసుకుంటే శాశ్వతంగా అడవి పందులను నిరోధించవచ్చు.

కబడ్డీలో పట్టు సాధిస్తున్న గ్రామీణ యువత

● జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తున్న క్రీడాకారులు
● కబడ్డీలో రాణించి, ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఆదర్శంగా నిలిచిన యువకుడు

యూత్

కీసర : కబడ్డీ.. కబడ్డీ.. ఈ ఆట తెలియని వారంటూ ఎవరూ ఉండరు. ఇక జాతీయ స్థాయిలో అనతి కాలంలోనే ఎంతో ఊపందుకున్న ప్రోకబడ్డీతో దేశం మొత్తం ప్రస్తుతం కబడ్డీవైపు చూస్తోంది. ఫ్రాంచైసీ కొరకు బాలివుడ్ తారలు ముందుకు వచ్చి మరి కబడ్డీ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తున్నారంటే కబడ్డీ క్రీడకు ఇప్పుడు ఉన్న క్రేజ్ ఏంటో మనకు అర్థమౌతుంది. కాగా ఈ కబడ్డీ క్రీడకు గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఆదరణ అంతా ఇంతా కాదు. మేడ్చల్ జిల్లాలోని సుప్రసిద్ధ శైవ క్షేత్రమైన కీసరగుట్ట బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా క్రీడా పోటీలు నిర్వహిస్తారు. నిర్వహించే పోటీల్లో అతి ముఖ్యమైనది కబడ్డీ. కబడ్డీ విద్యార్థులతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల యువకులు ఈ పోటీల్లో పాల్గొనడం ఆనవాయితీ. కీసరగుట్టపై జరిగే క్రీడా పోటీలను ఆదర్శంగా తీసుకొని కీసర, ఘట్‌కేసర్, మేడ్చల్, శామీర్‌పేట మండలాల్లోని యువకులు కబడ్డీలో పట్టు సాధించుకుంటూ వస్తున్నారు. యువకుల ఉత్సాహం చూసి కొంతమంది ఆర్గనైజర్లు యువతను కబడ్డీలో ప్రోత్సహించడానికి ఎన్నో టోర్నమెంట్లు నిర్వహిస్తున్నారు. యువత కూడా కబడ్డీ పోటీలు అనగానే ఎంతో ఉత్సాహంగా అన్ని పనులు పక్కన పెట్టి పోటీల్లో పాల్గొని రాణిస్తున్నారు. కాగా మేడ్చల్ జిల్లా కీసర మండల కేంద్రం కీసర గ్రామానికి చెందిన కొంత మంది యువకులు అంతర్జాతీయ స్థాయిల్లో రాణిస్తూ పలుమార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో కీసర గ్రామానికి చెందిన నల్లా గోపికృష్ణారెడ్డి, సుంకరి సందీపు ఇద్దరు ఆటపై ఆసక్తితో ప్రతి రోజు కబడ్డీలో సాధన చేసేవారు. గ్రామంలో సరైన వసతులు, మైదానం లేకపోవడంతో లాలాపేట్‌లోని సుధాకర్ యాదవ్ ఏర్పాటు చేసిన కోచింగ్ సెంటర్‌లో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఆటలో సాధన చేసేవారు. వీరిరువురి సాధన, ఆటలో ఆసక్తిని చూసి కోచ్ సుధాకర్ యాదవ్ గోపికృష్ణారెడ్డి, సుంకరి సందీప్‌లపై ప్రత్యేక శ్రద్ధ చూపేవారు.



కబడ్డీ ఆడుతున్న కీసర గ్రామానికి చెందిన యువకులు, (ఇన్‌సెట్‌లో) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గోపీకృష్ణారెడ్డి



దీంతో ఇద్దరూ కోచ్ సలహాతో ఆటలో మరింత రాణించి గోపికృష్ణ 2 సీనియర్ నేషనల్స్, 1 సీనియర్ నేషనల్, సౌత్ నేషనల్, 4 సార్లు ఉస్మానియా యూనివర్సిటీతో పాటు తెలంగాణ ప్రీమియర్ లీగ్ ఖమ్మం చిత్తాస్ టీమ్‌కు ప్రాతినిధ్యం వహించారు. ఇతనితో పాటు సందీప్ 1 నేషనల్, ఉస్మానియా యూనివర్సిటీతో పాటు తెలంగాణ ప్రీమియర్ లీగ్ హైదరాబాద్ బుల్స్ టీమ్‌కు ప్రాతినిధ్యం వహించారు. కాగా ఇద్దరు ఆటల్లో చక్కటి ప్రతిభ కనబర్చడంతో గోపికృష్ణ ఈఎస్‌ఐసీ (ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్) అనే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగం సాధించి గ్రామీణ యువతకు ఎంతో ఆదర్శంగా నిలిచారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించా...



కుటుంబం, కోచ్ సుధాకర్ ప్రోత్సాహంతో కబడ్డీల్లో రాణించాను. ఆటల్లో రాణిస్తునే డిగ్రీ వరకు పూర్తి చేశాను. తెలంగాణ ప్రీమియర్ లీగ్‌కు సెలెక్టయి ఖమ్మం తరపున ప్రాతినిధ్యం వహించాను. అనంతరం స్పోర్ట్స్ కోటాలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాను.

-గోపీకృష్ణారెడ్డి, కీసర

ఉద్యోగం పొందాలని ఉంది



జాతీయ స్థాయిలో సీనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాను. ఉస్మానియా యూనివర్సిటీ తరపున ఆడి తెలంగాణ ప్రీమియర్ లీగ్‌లో హైదరాబాద్ బుల్స్ టీమ్‌కు ప్రాతినిధ్యం వహించాను. కోచ్ సహకరంతో ఇంకా కఠోర సాధన చేసి స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వం ఉద్యోగం సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నాను.

-సుంకరి సందీప్, కీసర

సొంత ఖర్చుతో ప్రోత్సాహం



ఆంధ్రా బ్యాంక్ ఉద్యోగంలో స్థిరపడిన నేను సొంత ఖర్చుతో లాలపేట్‌లో బలదేవ్ స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు చేశాను. కబడ్డీపై మక్కువతో క్లబ్‌లో ఎంతోమంది యువతకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నాను. ఎంతోమంది యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. కబడ్డీలో ఆసక్తి ఉన్న క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇస్తాను.

-కోచ్ సుధాకర్ యాదవ్

పూజలో పూల విశిష్టత

భక్తి





బషీరాబాద్ : భగవంతుడు సృష్టించిన ప్రకృతిలో అందమైనవి, ప్రధానమైనవి పూలు. ఇవి సున్నితత్వానికి ప్రతీక. భగవంతుని పూజలో అక్షింతలతోపాటు పూలు కీలకపాత్ర పోషిస్తాయి. దేవుడిని పూజించేటప్పుడు ఫలం, పత్రం, పుష్పం సమర్పించాలంటూ పెద్దలు కూడా చెబుతుంటారు. పూలను విడిగా కానీ, మాలలుగా కాని అల్లి అర్పించవచ్చు. పూలతో ఆయా దేవతామూర్తులకు ప్రత్యేక శోభ వస్తుంది. చూడగానే మనస్సు పవిత్రమైన ఆధ్యాత్మిక పరవశం అవుతుంది. ప్రకృతిలో లభించిన పూలను ప్రకృతిని సృష్టించిన పరమాత్ముడికి అంకితం చేయడమే పూలతో పూజ పరమార్థంగా శాస్త్రాలు చెబుతున్నాయి. ఏయే పూలను వాడాలో కూడా శాస్త్రాల్లో చెప్పారు. వాసన లేనివి, దెబ్బతిన్నవి, వాడినవి, మొగ్గగా ఉన్నవి, రెక్కలు ఊడిపోయినవి పూజకు పనికిరావు. పూలరేకులు తీయకుండా తొడిమెలు తీసి మాత్రమే పూజకు పూలను వాడాలి.

-జయరాంచారి, అర్చకుడు, బషీరాబాద్ హనుమాన్ మందిరం, వికారాబాద్ జిల్లా

జిల్లా కేంద్రాల్లో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

● జగదీశ్వర్, టీయూటీఎఫ్ వికారాబాద్ జిల్లా కోశాధికారి

ఉద్యోగపర్వం



బషీరాబాద్ : ఉద్యోగులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టుల కోసం వెల్‌నెస్ సెంటర్ పేరుతో డిసెంబర్ 13, 2016న హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినట్లే అన్ని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య పరీక్షలు అందే లా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నగదు రహిత ఆరోగ్య పథకం పర్యవేక్షణకు విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలి. గ్రామీణ ప్రాంత ఉద్యోగులకు సౌకర్యవంతంగా ఉండేందుకు జిల్లా కేంద్రంలో ఒక్కటైనా వెల్‌నెస్ సెంటర్ ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి. ఉద్యోగులతోపాటు వృద్ధాప్యం కలిగిన తల్లిదండ్రులకు కూడా ఈ వెల్‌నెస్ సెంటర్‌లో వైద్య పరీక్షలు పొందే అవకాశం ఉన్నందున అందుబాటులో ఉంటే ఉపయోగకరంగా ఉంటుంది. సెప్టెంబర్ 1, 2004 తర్వాత నియమితులై సర్వీసులో మరణించినా, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు, డెత్ గ్రాట్యూటీ, రిటైర్మెంట్ గ్రాట్యూటీ సౌకర్యాలు కల్పించాలి.

గుట్కా తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

బంట్వారం : కర్ణాటక రాష్ట్రం కుంచారం నుంచి అక్రమంగా రాష్ట్రంలోకి గుట్కా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం బంట్వారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ శేఖర్ గౌడ్ తెలిపిన కథనం ప్రకారం... ధారూరుకు చెందిన జహీర్ హుస్సేన్ స్నేహితుడు ఇస్మాయిల్‌తో కలిసి శుక్రవారం కుంచారం నుంచి రెండు పెద్ద సంచులలో నిషేధిత గుట్కా ప్యాకెట్లను బైక్(ఏపీ 28 డీడబ్ల్యూ 2671)పై తీసుకొస్తున్నారు. బంట్వారం మండల పరిధిలోని తొర్మామిడి గ్రామంలోకి రాగానే బ్లూకోల్ట్స్ పోలీసులను చూసి పరారయ్యేందుకు ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు జి.నర్సింహులు, కె.నర్సింహులు వెంబడించి పట్టుకున్నారు. వారిని సోదా చేయగా నిషేధిత గుట్కా ప్యాకెట్లు లభ్యమవడంతో పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వీరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ చెప్పారు. స్వాధీనం చేసుకున్న ప్యాకెట్ల విలువ సుమారు రూ. 10 వేల వరకు ఉంటుందని ఆయన తెలిపారు.

ఇల్లు దగ్ధం

కులకచర్ల : మండల కేంద్రంలో ఓ ఇల్లు దగ్ధమైంది. ఇంటిలోని దుస్తులు, విలువైన రికార్డులు కాలిపోయాయి. గ్రామానికి చెందిన అవుసుల ప్రభావతి పిల్లలతో కలిసి గ్రామ సమీపంలోని చెరువు హన్‌మాన్ దేవాలయం వద్ద కాలనీలో ఇల్లు నిర్మించుకుని ఉంటోంది. ఐదు రోజు క్రితం పిల్లలతో కలిసి ఆమె హైదరాబాద్ బంధువుల ఇంటికి వెళ్లింది. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి నిప్పంటించారు. ఇరుగు పొరుగువారు గమనించి చల్లార్చేలోపే పూర్తిగా కాలిపోయింది. శుక్రవారం ప్రభావతి హైదరాబాద్ నుంచి వచ్చి చూడగా ఇంట్లోని రికార్డులు, బట్టలు, తినుబండారాలు ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. గుర్తు తెలియని వ్యక్తులే నిప్పంటించి ఉంటారని ఆమె అనుమానం వ్యక్తం చేసింది బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చంద్రకాంత్ తెలిపారు.

కల్తీనూనె తయారీ కేసులో ఇద్దరి అరెస్ట్

ధారూరు : మారియా ఫీడ్ కంపెనీలో కల్తీనూనె, దాణ మిశ్రమం, డాల్డా తయారీ కేసులో శుక్రవారం ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ఉపేందర్ తెలిపారు. కేసులో మారియా ఫీడ్ కంపెనీలో పనిచేస్తున్న మేనేజర్ రుస్తుంఖాన్, సూపర్‌వైజర్ మహబూబ్ ఆలీలను శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపినట్లు ఆయన చెప్పారు. కేసులో మరో నిందితుడు యజమాని మత్లుబ్ ఖురేషి పరారీలో ఉన్నాడని, ఆయన కోసం గాలిస్తున్నామని సీఐ తెలిపారు.

అక్రమ మైనింగ్‌పై సబ్ కలెక్టర్ కొరడా..

- ఎక్మాయి శివారులో 250 ఎకరాల ప్రభుత్వ నాపరాతి గని ప్రాంతం..
- అనుమతుల పేరిట 27 మంది తవ్వకాలు
- హిటాచీ, 27 కటింగ్ మిషన్లు, మూడు ద్విచక్రవాహనాల స్వాధీనం

బషీరాబాద్ : అక్రమ మైనింగ్‌పై తాండూరు సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్ కొరడా ఝుళిపించారు. శుక్రవారం బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామ శివారు గుట్టపై సర్వేనంబర్-147లోని ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా కొంత కాలంగా కొందరు నాపరాతి తవ్వకాలు జరుపుతున్నారనే సమాచారంతో రెవెన్యూ, పోలీసులను వెంటబెట్టుకుని సబ్ కలెక్టర్ నాపరాతి గని ప్రాంతంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. గనుల అనుమతులపై అక్కడున్నవారిని ఆరా తీశారు. 27 గనుల్లో తవ్వకాలు జరుగుతున్నా ఏ ఒక్కరూ అనుమతులు లేఖ చూపించలేదు. దీంతో సబ్ కలెక్టర్ సీరియస్‌గా తీసుకున్నారు. అంతా అక్రమంగా నాపరాళ్ల తవ్వడంతోపాటు రాయల్టీని చెల్లించకుండా తరలిస్తున్నట్లు నిర్ధారించుకున్న సబ్ కలెక్టర్ వెంటనే యజమానులు, కార్మికుల ఫొటోలను తీసుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ జిల్లా ఎస్పీకి ఫోన్‌లో మాట్లాడి స్పెషల్ ఫోర్స్‌ను పంపించాలని సూచించారు. తహసీల్దార్ వెంకటయ్యను విచారించి అక్రమ గనులను మూయించాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. గనుల్లో 27 రాళ్ల కోత కట్టింగ్ మిషన్లు, సామాగ్రిని, సీజ్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అక్రమ తవ్వకాలు జరిపే వారి బైకులు మూడు ఉండటంపై వాటినీ సీజ్ చేసి తరలించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. సబ్ కలెక్టర్ ఆకస్మిక దాడులకు భయపడిన అక్రమార్కులు అక్కడి నుంచి పారిపోయారు. అనుమతులు ఉన్నట్లు కొందరు స్థానిక క్వారీ అసోసియేషన్ ప్రతినిధులు సబ్ కలెక్టర్‌కు చెప్పే ప్రయత్నం చేయగా, పత్రాలు చూపించాలని సూచించడంతో అక్కడి నుంచి వెనుదిరిగి వెళ్లిపోయారు. కట్టింగ్ మిషన్లు, సామాగ్రిని బషీరాబాద్ ఎస్‌ఐ షర్పొద్దీన్ నేతృత్వంలో స్పెషల్ పోలీసు ఫోర్సు మధ్య రాత్రి వరకు తరలించే పనిలో రెవెన్యూ అధికారులు మునిగిపోయారు. సబ్ కలెక్టర్ వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సహదేవ్, వీఆర్వోలు నాగిరెడ్డి, పెంటయ్యలతోపాటు వీఆర్ఏలు 30 మంది దాడుల్లో పాల్గొన్నారు.



గనుల్లో తవ్వకాలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

ఈ-లెర్నింగ్‌పై అధికారులకు శిక్షణ

కలెక్టర్ దివ్య

వికారాబాద్ : విధి నిర్వహణలో ఈ-లెర్నింగ్ వంటి కొత్త పోకడలు అనుసరిస్తే తక్కువ సమయంలో ఆశించిన సత్ఫలితాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ అన్నారు. శుక్రవా రం కలెక్టరేట్‌లో ఈ లెర్నింగ్ పైన జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, రోజూ నిర్వహించే పనిలో కొత్త విధానాలు అమలు చేయడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. రాష్ట్రం లో 9 వేల మంది అధికారులకు ఈ లెర్నింగ్ లో శిక్షణ ఇస్తున్నారనీ, దీనివల్ల వికారాబాద్ జిల్లాలో 364 మంది అధికారులకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. జిల్లా స్థాయి అధికారులకే కాకుండా తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలకు విడతలవారీగా ఈ లెర్నింగ్ పైన శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె చెప్పారు. జిల్లాలో రిసోర్స్‌పర్సన్లతో ఈ-లెర్నింగ్‌పైన శిక్షణ ఇప్పించనున్నట్లు ఆమె తెలిపారు. సమావేశం లో ఈ లెర్నింగ్ ప్రాముఖ్యతపై జిల్లా అధికారులకు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం డిప్యూటీ జనరల్ మేనేజర్ సేథీ అవగాహన కల్పించారు. 60 రోజుల్లో ఈ లెర్నింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో సంధ్యారాణి, సీపీవో దశరథ్, ఆర్డీవో విశ్వనాథం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య దేవరాజన్

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న డీఆర్‌డీవో పీడీ జాన్సన్‌ను శుక్రవారం రోజు దోమ మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు సన్మానించారు. పలువురు అధికారులు మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో డీఆర్‌డీవో పీడీగా కొనసాగుతున్న జాన్సన్ జిల్లా స్థాయిలో చేస్తున్న అభివృద్ధిని చూసి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో సంతోషకరం అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్, రెవెన్యూ, సెర్ఫ్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. - దోమ



శిథిలావస్థలో కల్వర్టులు..

• ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు • పట్టించుకోని అధికారులు



మేడపల్లి కలాన్ సమీపంలో రక్షణ గోడలు లేని శిథిలావస్థకు చేరిన వంతెన

పూడూరు: మండలంలోని పలు ప్రధాన రహదారులపై కల్వర్టులు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. శిథిలావస్థకు చేరిన వంతెనలకు మరమ్మతులు చేయించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అంగడిచిట్టంపల్లి-లాల్‌పహాడ్ ప్రధాన రహదారిపై రెండు చోట్ల కల్వర్టులు దెబ్బతిని శిథిలావస్థకు చేరాయి. వాహనాల రద్దీ కారణంగా మేడిపల్లికలాన్, అంగడిచిట్టంపల్లి సమీపంలో గల వంతెనలు పలుచోట్ల గుంతలు పడి ప్రమాదాలకు నిలయంగా మారాయి. రెండు చోట్ల ఎక్కడ కల్వర్టులకు రక్షణ గోడలు కూడా లేవు. దీంతో వాహనాలు ఎదురుపడినప్పుడు తప్పుకునే వీలు లేకుండా ఉంది. కల్వర్టుకు ఇరువైపుల చెట్లపొదలు పెరిగిపోయి వాహనదారులు దగ్గరికి వచ్చేవరకు కల్వర్టు ఉన్న విషయాన్ని గమనించక తరుచు ప్రమాదాలకు గురవుతున్నారు. మేడిపల్లికలాన్ సమీపంలోని వంతెనపై రంధ్రం ఏర్పడగా కేవలం మట్టిపోసి పూడ్చివేశారు. భారీ వర్షాలు కురిస్తే మట్టికొట్టుకుపోతుందని అంటున్నారు. అదే విధంగా మండల పరిధిలోని చన్‌గోముల్ మీదుగా రేగడిమామిడిపల్లికి వెళ్లే ప్రధాన రోడ్డుపై వంతెన నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో రాకపోకలు కొనసాగించే ప్రయాణికులు భయంతో రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఈ వంతెనపై గతంలో ఆటో బోల్తాపడి ఒకరి మృతి చెంది, పలువురు గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. వర్షాకాలం కావడంతో ప్రయాణికుల కష్టాలు మరింత అధికమయ్యాయి. రాత్రిపూట ప్రయాణాలు కొనసాగించే వాహనదారులు వంతెనల వద్ద తరుచు ప్రమాదాలకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనదారులతో పాటు, ఆటోలు, ఇతరాత్ర వాహనదారులు ఈ రహదారిపై ప్రయాణాలంటేనే జంకుతున్నారు. శిథిలావస్థకు చేరిన వంతెన వద్ద ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు శిథిలావస్థకు చేరిన వంతెనలకు మరమ్మతులు చేపట్టి ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపర్చాలని కోరుతున్నారు.

వంతెన నిర్మాణం పూర్తి చేయండి



మా గ్రామానికి వెళ్లే రోడ్డుపై వంతెన నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిపివేశారు. అసంపూర్తిగా ఉన్న వంతెనపై భయంతో రాకపోకలు కొనసాగిస్తున్నాం. ఏ మాత్రం ఆదమరిచినా వాహనాలతో పాటు వాగులో పడే ప్రమాదం ఉంది.

- మల్లయ్య మాజీ సర్పంచ్, అంగడిచిట్టంపల్లి

ఉత్తమ సేవలు అందించేవారికి గుర్తింపు

మార్కెట్ కమిటీ చైర్మన్ అంజనేయులు



డీఎస్పీ, తహశీల్దార్ తదితరులను సన్మానిస్తున్న నాయకులు

పరిగి: విధి నిర్వాహణలో బాధ్యతాయుతంగా పనిచేసే అధికారులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.అంజనేయులు, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు మీర్‌మహమ్మద్ అలీ అన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు అందుకున్న ఉద్యోగులకు మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిగి మండల పరిషత్ కార్యాలయంలో అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పరిగి, డీఎస్పీ అస్పాక్, తహశీల్దార్ ఆబేద్‌అలీ, కానిస్టేబుల్ మధుసూదన్‌రెడ్డి, వార్డెన్ వెంకట్‌లను వారు పూలమాల వేసి శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయమాల, ఎంపీడీవో విజయప్ప, ఎంపీటీసీ సమ్మద్, కో-ఆప్షన్ సభ్యుడు మునీర్, వార్డుమెంబర్ సర్వర్, మాజీ ఉప సర్పంచ్ బషీర్, నాయకులు పాల్గొన్నారు.

'బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింక్ తప్పనిసరి'

కులకచర్ల: బ్యాంక్ ఖాతాలకు తప్పనిసరిగా కూలీల ఆధార్ నంబరును అనుసంధానం చేయాలని ఎంపీడీవో సురేష్‌బాబు తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉపాధి హామీలో పని చేస్తున్న ప్రతి కూలి ఆధార్ నంబరును బ్యాంక్ ఖాతాకు నమోదు చేయాలన్నారు. హరితహారంలో భాగంగా వారం రోజుల్లో ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో 100, రేషన్ షాపుల ద్వారా 200, రైతుల పొలాల్లో 1000 సీడ్‌బాల్స్ నాటాలన్నారు. గ్రామానికి కేటాయించిన మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో మల్లికార్జున్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెండోరోజు విద్యార్థులకు వాక్సినేషన్

కులకచర్ల: పిల్లలకు అమ్మతల్లి, తట్టు వ్యాధి సోకకుండా నివారించేందుకు రుబెల్లా వ్యాక్సిన్ టీకాను వేయించాలని ఎంఈవో అబీబ్‌హైమద్ తెలిపారు. బండవెల్కిచర్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. 9 నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడీల్లో ఆరోగ్య సిబ్బంది రుబెల్లా టీకాలు వేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి మురళీకృష్ణ, హెచ్ఎం రాములు పాల్గొన్నారు.

పూడూరు: చిన్నారులకు తట్టు, రుబెల్లా వ్యాధినిరోధక టీకాల పంపిణీ కార్యక్రమం రెండో రోజు కూడా యధావిధిగా కొనసాగింది. మండల కేంద్రంలోని కేజీబీవీతో పాటు మండల పరిధిలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది టీకాలు వేశారు. ఎంఆర్ టీకాలతో పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పుష్ప, సత్యనారాయణ, మాణెమ్మ, భీమమ్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

కులకచర్ల: గ్రామ పరిధిలోని తండాల్లో నీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకుంటామని ముజాహిత్‌పూర్ సర్పంచ్ సారా సునీత తెలిపారు. శుక్రవారం గ్రామ పరిధిలోని మంచికుంట తండా, దాస్యానాయక్ తండాల్లో నీటి ఎద్దడి నివారణకు కొత్తగా బోర్లు వేయించి మాట్లాడారు. తండాల్లోని ప్రజలు నీటి ఎద్దడికి గురి కాకుండా యుద్ధ ప్రతిపదికన చర్యలు తీసుకుంటామన్నారు. తండాలలో కొత్తగా బోర్లు వేయించి మినీ ట్యాంకులు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు సారా శ్రీనివాస్, అనంతయ్య, బిక్షపతినాయక్, జమినిబాయి, తండా ప్రజలు పాల్గొన్నారు.



మంచికుంట తండాలో బోరు వేయిస్తున్న సర్పంచ్

రెవెన్యూ సిబ్బందికి సహకరించాలి

ఇంటింటి సర్వేలో అధికారులు



రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌శంకర్

కులకచర్ల: గ్రామాలకు వచ్చే రెవెన్యూ సిబ్బందికి రైతులు భూముల వివరాలు తెలియపరిచి సహకరించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌శంకర్ తెలిపారు. భూముల రికార్డులను సరి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశం మేరకు రెవెన్యూ అధికారులు గ్రామాల్లో పర్యటించి ఇంటింటి సర్వే చేపడుతున్నారు. శుక్రవారం అనంతసాగర్, ఇప్పాయిపల్లి గ్రామాల్లో తహసీల్దార్ ఇంటింటికి పర్యటించి భూ రికార్డులు పరిశీలించి మాట్లాడారు. భూముల వివరాలు ఆన్‌లైన్‌లో పొందు పరిచారా..? ప్రస్తుతం కాస్తులో ఉన్నారా..? భూముల హద్దుల గురించి కుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. భూముల యజమానులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు విరాసత్ ద్వారా పట్టాలు పొందాలన్నారు. భూముల వివరాలు ఆన్‌లైన్‌లో పొందు పరిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల పరిధిలో 3 టీంలు ప్రతి రోజు సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గిర్దావర్ అనంతసేన్ రావు, వీఆర్వోలు మోహన్, శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దోమ: రెవెన్యూ అధికారులు చేపడుతున్న ఇంటింటి సర్వేను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని బుద్లాపూర్ సర్పంచ్ మాధవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బుద్లాపూర్ గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, పట్టాభూమి 1బిలో, కంప్యూటర్ పహణీ, ఖాతా నంబర్లు తప్పు, ఒప్పులు లాంటి వాటిని ఇంటి దగ్గరే పూర్తి వివరాలు సేకరించి సరి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు జహంగీర్, రాజు, వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హరితహార లక్ష్యాన్ని పూర్తి చేయాలి

డీఆర్వో సంధ్యారాణి

పూడూరు: హరితహారంలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసేల నోడల్ అధికారులు పనిచేయాలని డీఆర్వో సంధ్యారాణి పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. హరితహారం మొక్కలు నాటే కార్యక్రమం ఎంత వరకు వచ్చిందని గ్రామాల వారిగా నాటిన మొక్కల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కిషన్, ఈవోఆర్డీ జయరాం, సూపరిండెంట్ వరలక్ష్మి, ఏవో రామ్మోహన్‌రావు, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ట్రీఆర్స్‌పై ప్రత్యేక చొరవ తీసుకోవాలి

ఎంఈవో హరిశ్చందర్

దోమ: ట్రీఆర్స్‌పైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంఈవో హరిశ్చందర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గొడుగోనిపల్లి, దొర్నాల్‌పల్లి ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ట్రీఆర్స్, మధ్యాహ్న భోజనం, పలు రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, వెనుకబడిన విద్యార్థులను ఒకే తాటిపైకి తీసుకురావడం కోసం ప్రభుత్వం ట్రీఆర్స్ విధానం ప్రవేశ పెట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించడం కోసం ప్రత్యేక కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీ వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

పరిగి: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కాసుల వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నస్కల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆయన ఉచితంగా పలకలు, నోటుపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండు విద్యార్థుల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు చేయూత నివ్వడం అభినందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో కె.శ్రీనివాస్, ప్రవీన్, మల్లేష్, క్రిష్ణ, ఖాజ, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీఎం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు లాల్‌క్రిష్ణప్రసాద్



సంఘీభావం తెలుపుతున్న లాల్‌కృష్ణప్రసాద్

పరిగి: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు లాల్ క్రిష్ణప్రసాద్ అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలంటూ పరిగి పట్టణ కేంద్రంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో సమ్మె చేస్తున్న కార్మికులను శుక్రవారం ఆయన కలసి సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఎస్పీఎం కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైన ఉందన్నారు. కార్యక్రమంలో కార్మికులు ఆనంద్, జంగయ్య, భీమయ్య పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం : ఎస్సై చంద్రశేఖర్

దౌల్తాబాద్: బాల్య వివాహాలు చేయడం నేరమని ఎస్సై చంద్రశేఖర్, చైల్డ్ లైన్ ప్రతినిధి హన్మంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోకఫస్లాబాద్ జడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో చిన్నారులను ఎవరైనా పనుల్లో పెట్టుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాన్యనాయక్, నరేశ్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మలుపులు

పట్టించుకోని అధికారులు

దౌల్తాబాద్: ప్రభుత్వం కోట్లాది రూపాయలతో రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టింది. కానీ రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదాలను అరికట్టేందుకు రోడ్డు విస్తరణ పనులను చేపడుతున్నామని ప్రభుత్వం, అధికారులు చెబుతున్నా మలుపులతో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ దగ్గర్లోని మలుపు, ఎస్బీహెచ్ దగ్గర ఉన్న మలుపులు ప్రమాదకరంగా మారాయి. మండలానికి కొత్తగా వచ్చే వాహనదారులు మలుపులు కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నా ఆర్అండ్‌బీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. కోట్లాది రూపాయలను వెచ్చించి రోడ్డును విస్తరిస్తున్నా ఫలితం లేకపోతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం మండలంలో ఏదో ఓ


దౌల్తాబాద్‌లో ప్రమాదకరంగా ఉన్న మలుపు

గ్రామంలో మూల మలుపుల దగ్గర ద్విచక్రవాహనాలు, ఆటోలు ప్రమాదాలకు గురవుతూ ప్రజలు గాయాలపాలవుతున్నారు. 3 నెలల క్రితం మండల పరిధిలోని దేవరపస్లాబాద్ గ్రామ సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డు మరమ్మతులకు నోచుకోవడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మలుపుల దగ్గర రోడ్డు విస్తరణతో పాటు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు
పాండునాయక్, దేవరపస్లాబాద్



మలుపుల దగ్గర తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి మూల మలుపులను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.


పాపన్నగౌడ్ జయంతిలో విద్యార్థులు, గౌడ సంఘం నాయకులు

ఘనంగా సర్దార్ పాపన్నగౌడ్ జయంతి

దౌల్తాబాద్: భారతదేశం గర్వించదగిన వ్యక్తి సర్దార్ పాపన్నగౌడ్ అని గౌడ సంఘం మండల అధ్యక్షుడు మల్కయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పాపన్నగౌడ్ 367వ జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కయ్యగౌడ్ మాట్లాడుతూ సర్దార్ పాపన్నగౌడ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'నేడు ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి పర్యటన'

కొడంగల్: అభివృద్ధి కార్యక్రమాల సమీక్షతో పాటు ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి హాజరు కానున్నట్లు పార్టీ నాయకులు ఎండీ.యూసుఫ్, ఎన్.ప్రశాంత్, సంజీవ్ రెడ్డి, ఎన్.రాజు తదితరులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం మండలంలోని చిన్ననందిగామ గ్రామములో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు నియోజకవర్గంలో పర్యటించనున్న ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

చవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

పీస్ కమిటీలో సూచనలు ఇచ్చిన సీఐ

కొడంగల్: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సీఐ శంకర్, ఎస్సైలు సతీశ్, చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో పలు సలహాలు, సూచనలు చేశారు. వినాయకుల ప్రతిష్ఠాపనకు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో మండపాల దగ్గర కమిటీ సభ్యులు నిర్దిష్టంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కులమతాలకతీతంగా ప్రజలు సోదరభావంతో మెలుగుతూ చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. వినాయకుల ప్రతిష్ఠాపనతో మొదలుకొని నిమజ్జనం వరకు మండపాల కమిటీ సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. వినాయక నిమజ్జనం రోజు డీజేలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. పట్టణంతో పాటు మండల పరిధిలోని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ముందస్తుగా అనుమతులతో జాగ్రత్తలు పాటించాలన్నారు. మట్టి వినాయకుల ప్రతిష్ఠాపనతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు ఎండీ.యూసుఫ్, దత్తునాయక్, దత్తురెడ్డి, బాస్కర్, చంద్రప్ప, ఎస్‌బీ.గుల్షన్, కృష్ణంరాజు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ శంకర్

'రుబెల్లా టీకాలను విధిగా వేయించాలి'

కొడంగల్‌రూరల్: మీజిల్స్ రుబెల్లా టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని ఎంఈఓ వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ హెచ్ఎస్ బాలికల పాఠశాలలో టీకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. 9 నెలల వయసు నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలకు టీకాలు వేయిస్తే రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా నివారించవచ్చు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ రాజేందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్‌లో...

విద్యార్థులు విధిగా టీకాలు వేయించుకోవాలని ఎంపీపీ మెరుగు మంగమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దుద్యాల పాఠశాలలో టీకాల పంపిణీ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రుబెల్లా టీకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటూ చిన్నారులకు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెహ్రూచౌహాన్, వైద్యులు రవీంద్రయాదవ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బిచ్చాల్‌లో...

దౌల్తాబాద్: తట్టు, పొంగు వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం రుబెల్లా టీకాలను పంపిణీ చేస్తుందని ఎంపీపీ నర్సింగ్‌బాన్‌సింగ్ అన్నారు. మండల పరిధిలోని బిచ్చాల్ ఉన్నత పాఠశాలలో గురువారం రుబెల్లా టీకాలను విద్యార్థులకు వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు వేశారు. ఈ సందర్భంగా రుబెల్లా టీకాపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బంద్యప్ప, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



మండలానికి 35 చెత్త సేకరణ రిక్షాలు

కొడంగల్‌రూరల్: మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో చెత్త సేకరణ కోసం 35 రిక్షాలు వచ్చినట్లు ఈఓపీఆర్డీ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మండలానికి 35 రిక్షాలు వచ్చినట్లు పేర్కొన్నారు. త్వరలోనే ఆయా గ్రామ పంచాయతీలకు చెత్త సేకరణ రిక్షాలను అందించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ రాజేందర్, శ్యామప్ప తదితరులు ఉన్నారు.

'ప్రజా సమస్యలపై జేఏసీ పోరాటం'

కొడంగల్: తెలంగాణ పోరాటంలో ప్రధాన పాత్ర పోషించిన జేఏసీ ప్రస్తుతం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగించేందుకు వెనుకాడదని తాలూకా అధ్యక్షుడు కిష్టప్ప అన్నారు. ప్రొఫెసర్ కోదండరాంకు మద్దతుగా పోరాటం కొనసాగిస్తూ శుక్రవారం తాండూర్‌లో నిర్వహించిన సెమినార్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. సమస్యల సాధనకు మరో తెలంగాణ ఉద్యమం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలు, విద్యార్థుల పక్షాన పోరాటం కొనసాగిస్తున్న కోదండరాంను ప్రభుత్వం అడుగడుగునా అడ్డగించి ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఒంటెద్దు పోకడ, కుటుంబ పాలనను తొలగించేందుకు ప్రజలు నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తూ ప్రజల పక్షాన ఉద్యమం చేస్తామన్నారు. అనంతరం తాండూర్ సెమినార్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జేఏసీ నాయకులు

'విద్యార్థుల విద్యాభివృద్ధికి డిజిటల్ తరగతులు దోహదం'

కొడంగల్: విద్యార్థులు విద్యాభివృద్ధితో పాటు పోటీ పరీక్షలకు అవసరపడే పుస్తకాల బోధనకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విద్యాబోధనతో పాటు డిజిటల్ తరగతులను ప్రారంభించినట్లు తెలిపారు. దీంతో పాటు పోటీ పరీక్షలకు అవసరపడే పుస్తకాలతో లైబ్రెరి కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం 2017-18 విద్యా సంవత్సరానికి గాను నిర్వహిస్తున్న డిజిటల్ తరగతులతో విద్యార్థుల్లో మరింత నైపుణ్యతను పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. డిజిటల్ తరగతులు, లైబ్రెరిని శుక్రవారం ప్రిన్సిపాల్ పరిశీలించి విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు. డిజిటల్ తరగతుల ప్రారంభంతో అధ్యాపకులు లేని లోటు తీరనుందన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ఎల్లమ్మ దేవతకు పూజలు

కొడంగల్: కొలిచిన వారికి కొంగు బంగారంగా వెలుగొందుతున్న ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా ప్రతి ఏడాది మాదిరిగా శుక్రవారం స్థానిక సబ్ మార్కెట్ యార్డులో గల ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఎల్లమ్మ దేవతకు కుంకుమ అర్చన, నైవేద్యం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, నాయకులు జీ.రాంరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కాగ్నా సంపు కార్మికులు ఆశప్ప, రమేశ్, దస్తప్ప, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భూముల సర్వేపై ఇంటింటా పర్యటన

కొడంగల్‌రూరల్: భూములకు సంబంధించిన పహాణి, 1 బీ నమోదు తదితర వివరాలను రెవెన్యూ అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం మండల పరిధిలోని టేకుల్‌కోడ్ గ్రామంలో వీఆర్‌ఓలు పెరుమాళ్లు, అంజిలయ్య గ్రామంలో ఇంటింటికి వెళ్లి రైతులతో వివరాలను అడిగి సేకరించారు. కావలికార్లు ఆశప్ప, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లోని ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

మర్పల్లి : మోడల్ స్కూల్‌లోని ఖాళీ సీట్లకు పాఠశాల, కళాశాల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర వరకు విద్యార్థుల సీట్లు మిగిలిపోయాయన్నారు. వాటి కోసం శనివారం మోడల్ స్కూల్‌లో విద్యార్థులు ఆధార్‌కార్డు, కులధృవీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకుంటే సోమవారం వ్రాత పరీక్ష నిర్వహించి సీట్లు కేటాయిస్తామన్నారు. 6వ తరగతిలో 21 సీట్లు, 7లో ఒకటి, 8లో 3, 10వ తరగతిలో 18, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 74 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు.


వెబ్‌లాండ్ రికార్డులను పరిశీలిస్తున్న జేసీ సురేష్‌పొద్దార్

వెబ్‌లాండ్ సమస్యలు పరిష్కరించుకోవాలి

జేసీ సురేష్‌పొద్దార్

మోమిన్‌పేట : భూ సమస్యలకు పరిష్కారం కోసం వెబ్‌లాండ్‌లో చోటుచేసుకున్న తప్పులను రైతులు సరిచేసుకోవాలని జేసీ సురేష్‌పొద్దార్ సూచించారు. శుక్రవారం మోమిన్‌పేట మండల కేంద్రంలో వెబ్‌లాండ్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం రైతుల ద్వారా వచ్చే దరఖాస్తులను అధికారులు స్వీకరించాలన్నారు. గ్రామాల్లో దశల వారీగా నిర్వహిస్తున్న వెబ్‌లాండ్ రికార్డుల పరిశీలనను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షహదాబేగం, ఆర్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీమయం

- కొరవడిన నిఘా
- కొనుగోలు చేయడానికి వెనుకడుగు
- అనారోగ్యం పాలవుతున్న ప్రజలు


దోర్నాల్ గ్రామ శివారులో సీజ్ చేసిన కొవ్వు పదార్థం(ఫైల్)

ధారూరు : కల్తీ పదార్థాల తయారీ విక్రయాలపై కఠిన చట్టాలు, నిఘా పర్యవేక్షణ వ్యవస్థ లేకపోవడంతో మార్కెట్లో చలామణి కొనసాగి ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతుంది. బయట మార్కెట్‌లో ఏది కొనాలన్నా, తినాలన్నా ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం కల్తీలపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ శాఖకు ఆదేశాలను జారీచేసింది. ఒకవైపు పోలీసులు కల్తీలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నా కల్తీలు మాత్రం బయటపడడం లేదు. ఇటీవల ధారూరు మండలం దోర్నాల్ గ్రామ శివారులో గ్రామస్థులు మారియా ఫీడ్ కంపెనీలో తయారవుతున్న ఎముకలతో తయారుచేసిన కల్తీ నూనె, దాణా మిశ్రమం, డాల్డా, కొవ్వు పదార్థాలను రెవెన్యూశాఖ పోలీస్ అధికారులకు పట్టించడంతో అధికారులు ఈ కంపెనీని సీజ్ చేసి బాధ్యులపై కేసు నమోదు చేశారు. ఇలాంటి సంఘటనలు వెలుగు చూసిన సందర్భంలో ప్రజలు బహిరంగ మార్కెట్లో నిత్యవసర వస్తువులను కొనేందుకు జంకుతున్నారు. కల్తీలను నివారించేందుకు ఉన్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వ్యవస్థ క్షేత్రస్థాయిలో పనిచేయకపోవడంతో అన్నిట్లో కల్తీలు జరుగుతున్నాయని ప్రజల నుంచి ఆరోపణలు ఉన్నాయి. కల్తీల తనిఖీల అధికారాన్ని, బాధ్యతను పోలీస్‌శాఖకు ప్రభుత్వం అప్పగించినా ఆ శాఖ అధికారులకు కల్తీలపై సరియైన అవగాహన లేక వాటిని పట్టుకోలేకపోతున్నారు. కల్తీలను పట్టుకున్న వాటిని తిరిగి ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు నివేధించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నిత్యవసర వస్తువులతోపాటు చిన్నపిల్లలు తినే చాకెట్లు, బిస్కెట్లు, బ్రెడ్లు తదితర చిరుతిండ్లలో కూడా కల్తీలు జరుగుతున్నా వాటిని గుర్తించలేక తినడం వల్ల పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు. కంపెనీలోనే తయారు చేస్తున్న సమయంలో ఉత్పత్తులను పరీక్షలు చేసి కల్తీ లేకుండా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటే అవే మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉండదని కొనుగోలుదారులు అంటున్నారు. కల్తీ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు చట్టాలను అమలు చేయాలని అప్పుడే కల్తీలు తయారు చేయడానికి, విక్రయించడానికి విక్రయదారులు బయపడతారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కల్తీలపై అదికారులు నామమాత్రపు తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో కల్తీ వస్తువుల తయారీ విక్రయాలపై పూర్తి స్థాయిలో నిఘా పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

రాజ్యాధికారం కోసం పోరాడిన

వీరుడు సర్వాయి పాపన్న

ఆయన చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి


పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా గౌడ సంఘం నాయకులు

అనంతగిరి : బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలన్న సంకల్పంతో సర్దార్ సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలోనే బహుజనులను ఏకం చేసి ఢిల్లీ సుల్తానులను ఓడించి సువిశాలమైన డెక్కన్ భూబాగంలోని గోల్కొండ కోటను జయించారని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతి సందర్భంగా శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేఆర్ చౌరస్తాలో జయంతి కార్యక్రమాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అప్పటి ఢిల్లీ సుల్తానుల వికృత చర్యలకు అప్పటి బహుజనులు అనేక విధాలుగా వేధింపబడ్డారన్నారు. వారి దుర్మార్గాలను భరించలేకనే రాజ్యాధికారం కావాలని ఆకాంక్షను పెంచుకున్నారన్నారు. సుల్తానుల బాధిత వర్గాలను ఏకం చేసి సైన్యాన్ని తయారుచేసి గోల్కొండ కోటను ఆక్రమించిన గొప్ప వీరుడని కొనియాడారు. చిన్న ప్రాంత ప్రజల కోసమే పోరాటం చేసిన కొమరం భీం, చాకలి ఐలమ్మలను గుర్తించిన ప్రభుత్వం సర్వాయి పాపన్నను గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం ట్యాంక్‌బండ్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటుచేయడమే కాకుండా పాఠ్యాంశాల్లో ఆయన చరిత్రను చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండుగౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, బుచ్చిబాబుగౌడ్, రమేశ్ గౌడ్, వెంకటయ్యగౌడ్, అనంతరాములు పాల్గొన్నారు.

విద్యార్థులకు రుబెల్లా టీకాలు

బంట్వారం : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు రుబెల్లా వ్యాధి టీకాలను వేశారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల విద్యార్థినీ విద్యార్థులు తప్పకుండా రుబెల్లా టీకాలను వేయించుకోవాలని, ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో టీకాలను వేస్తున్నామని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ మున్నాబాయి, తౌషిక్‌లు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సమావేశాలు


మాట్లాడుతున్న ఎంపీపీ సామల భాగ్యలక్ష్మి

- సర్వసభ్య సమావేశంలో సమస్యలు పరిష్కారం కావడం లేదు
- పాలకవర్గంపై సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆగ్రహం

అనంతగిరి : గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీపీ సామల భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక రవీంద్ర మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి ఎమ్ఆర్ టీకాలు వేయించాలని సూచించారు. ప్రతి సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలు పరిష్కారం కాకుండా మళ్లీ మళ్లీ సమావేశాల్లో అవే సమస్యలు చర్చకు వస్తున్నాయని సర్పంచ్‌లు, ఎంపిటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం ప్రారంభమైన తరువాత రోడ్లు భవనాల శాఖ అంశం నడుస్తున్న సమయంలో సర్పంచ్ జాఫర్‌కు పాలక వర్గంకు అటవీ శాఖకు అనుమతుల విషయంలో వాగ్వాదం చోటుచేసుకుంది. గ్రామాల్లో రోడ్ల విషయంలో అటవీశాఖ అధికారులు అనుమతుల పేరిట అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. పులుమద్ది గ్రామానికి చెందిన రోడ్డు పనిలో నాలుగుసార్లు జేసీబీని అటవీ శాఖ అధికారులు సీజ్ చేశారన్నారు. నిత్యం అటవీశాఖ వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. అధికార పక్షం ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్న సందర్భాలు లేవన్నారు. గ్రామాల్లో ట్రాన్స్‌ఫారంలు సరిగా పనిచేయడం లేదని కొటాలగూడ గ్రామ సర్పంచ్ రాఘవన్‌నాయక్ అన్నారు. తండాలకు విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్తహార్ షరీఫ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కిషన్‌నాయక్, ఎంపీడీవో సత్తయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సామాజిక మార్పు అలవర్చుకోవాలి

మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

మోమిన్‌పేట : సామాజిక మార్పును ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని టేకులపల్లి గ్రామంలో మాదిగ గడ్డ పేరును ప్రశాంత్‌నగర్‌గా మార్చిన సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ విచ్చేసి మాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్నత విద్యను ప్రతి వ్యక్తి అభ్యసించినపుడే వ్యక్తిత్వ వికాసంలో మార్పు కనిపిస్తుందన్నారు. దేశ, రాష్ట్ర, మండల, గ్రామ స్థాయిలో జరుగుతున్న స్థితిగతులను గమనిస్తూ నడుచుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంటుందన్నారు. ఎస్సీలు అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. రాజ్యాంగంలో ఎస్సీల అభవృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పాటు కల్పించినట్లు ఆయన చెప్పారు. ప్రశాంత్‌నగర్‌గా మార్చిన కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చాయశక్తుల కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శంకర్, టేకులపల్లి గ్రామ సర్పంచ్ పర్మయ్య, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, వేమారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీరాములు, మహేందర్‌రెడ్డి, గోవిందాపూర్ సర్పంచ్ పోచయ్య, టేకులపల్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రేపు వీరభద్రేశ్వర ఆలయంలో లక్షబిల్వార్చన

ధారూరు : మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో ఆదివారం లక్షబిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు శివలింగానికి అభిషేకం, బిల్వాలతో పూజలు, పల్లకి సేవ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఇంటింటి సర్వేతో రెవెన్యూ

సమస్యల పరిష్కారం

శ్రీనివాస్, తహసీల్దార్, మర్పల్లి

ఇంటర్వ్యూ



మర్పల్లి : రెవెన్యూ ఇంటింటి సర్వే ద్వారా పూర్తి స్థాయి రెవెన్యూ సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ శ్రీని వాస్ అన్నారు. ఇప్పటివరకు గ్రామాల్లో నిర్వ హించిన రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించామని, పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ఇంటింటి సర్వే చేపడుతున్నామని ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్ర : రెవెన్యూ ఇంటింటి సర్వే మండలంలో ఏ విధంగా కొనసాగుతుంది ?

జ : సిబ్బంది ఇదివరకే రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు సమస్యలు గుర్తించాం. అక్కడే కొన్ని పరిష్కరించాం. ఇంటింటి సర్వేతో పూర్తిస్థాయి సమస్యలు పరిస్కారమవుతాయి.

ప్ర : మండలంలో హరితహారం కార్యక్రమం ఏ విధంగా కొనసాగుతుంది ?

జ : మండలానికి 8లక్షల మొక్కలు నాటాలని ఉన్నతాధికారుల ఆదేశాలున్నాయి. ఇప్పటివరకు 2లక్షలు పూర్తిచేశాం. త్వరలో మిగతావి పూర్తిచేస్తాం.

ప్ర : కిసాన్ మిత్ర ఫిర్యాదుల పట్ల ఏ విధంగా స్పందిస్తున్నారు ?

జ : కిసాన్ మిత్రకు ఈ వారంలో 7 ఫిర్యాదులు అందాయి. వాటి పరిష్కారం కోసం సిబ్బంది కృషిచేస్తున్నారు. మండలంలోని కిసాన్ మిత్రకు కొన్ని తప్పుడు ఫిర్యాదులు వస్తున్నాయి.

ప్ర : పెండింగ్‌లో ఉన్న టైటిల్‌డీడ్‌ల పరిస్థితి ఏమిటి ?

జ : మండలంలో గత నాలుగు సంవత్సరాల వరకు సంబంధించి 200 టైటిల్‌డీడ్‌లు పెండింగ్ ఉన్నాయి. ఈపాస్ పుస్తకాల ద్వారా ఆ సమస్యలు కూడా తొలగిపోతాయి.

మీజిల్స్ రుబెల్లా టీకాల నిరాకరణ..

సోషల్ మీడియాలో వచ్చిన వదంతులతో తల్లిదండ్రుల ఆందోళన
టీకాలు వేయించుకోకుండానే పిల్లలను తీసుకు వెళ్లిన వైనం
జిల్లా కేంద్రంలోని ఆలంపల్లి ఉర్దూ మీడియం పాఠశాలలో ఘటన
40 మంది విద్యార్థులు టీకాలకు దూరం


టీకాలు నిరాకరించిన వారి జాబితాను చూపుతున్న హెచ్ఎం

అనంతగిరి : సోషల్ మీడియాలో వచ్చిన వదంతులతో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు మీజిల్స్ రూబెల్లా టీకాలు వేయించుకోవడానికి నిరాకరించారు. ఈ సంఘటన ఆలంపల్లి ఉర్దూ మీడియం పాఠశాలలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. టీకాలు వేసుకుంటే భవిషత్తులో ఆరోగ్యపరంగా లేనిపోని ఇబ్బందులు తలెత్తుతాయంటూ వారం రోజులుగా సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతోంది. శుక్రవార ం పాఠశాలలో ఎంఆర్ టీకాలు వేస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఆలంపల్లి గ్రామస్థులు పాఠశాల వద్దకు వెళ్లి ఆందోళనకు దిగారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తమ పిల్లలకు టీకాలు వేయవద్దని పట్టుబట్టారు. ఎంఆర్ టీకాలు వేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో వ్యాధులు రాకుండా సంరక్షించుకోవచ్చంటూ పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది వారికి నచ్చజెప్పేందుకు ప్రయత్నించగా, వారు వినకపోగా వారితో వాగ్వాదానికి దిగారు. టీకాలు వేయించకుండానే వారు తమ పిల్లలను పాఠశాల నుంచి ఇళ్లకు తీసుకు వెళ్లారు. దీంతో చేసేదేమీ లేక ఎంఆర్ టీకాలు నిరాకరించిన పిల్లలు, వారి తల్లిదండ్రుల వివరాలను పాఠశాల హెచ్ఎం ముజీబ్‌పాషా నమోదు చేసుకుని పిల్లలను తల్లిదండ్రుల వెంటపంపించారు.

నచ్చజెప్పినా వినలేదు

- ముజీబ్ పాషా, హెచ్ఎం, ఉర్దూ మీడియం పాఠశాల

సోషల్ మీడియాలో వచ్చిన వదంతులను నమ్మిన పిల్లల తల్లిదండ్రులు కొందరు ఎంఆర్ టీకాలను తమ పిల్లలకు వేయించడానికి నిరాకరించారు. మొదట పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశాం. పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశాం అయినా విద్యార్థుల తల్లిదండ్రులు వినిపించుకోవడం లేదు. ఈ పాఠశాలలో మొత్తం 240 మంది విధ్యార్థులు ఉన్నారు. వారిలో శుక్రవారం 120 మంది పాఠశాలకు హాజరయ్యారు. అందులో నలభై మంది విధ్యార్థుల తల్లిదండ్రులు ఎంఆర్ టీకాలను వేయించుకోకుండా తమ పిల్లలను తీసుకుని వెళ్లిపోయారు. చిన్నారుల తల్లిదండ్రుల సంతకాలు తీసుకున్నాకే వారిని ఇంటికి పంపించాం.

వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

వికారాబాద్: జిల్లాలో కోట్‌పల్లి, దౌల్తాబాద్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో వ్యాయామ ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన స్థానిక అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.దీపిక తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 22వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సర్వశిక్ష అభియాన్ విభాగంలో అందజేయాలని ఆమె సూచించారు.

26లోగా దరఖాస్తు చేసుకోవాలి...

వచ్చేనెల 5వ తేదీన నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కోసం అర్హులైన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.దీపిక తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, తెలంగాణ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కోసం నిర్ణీత దరఖాస్తు ఫారంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి ఈనెల 26వ తేదీలోగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అందజేయాలని ఆమె కోరారు.

'ఆసరా'కు సమ్మె పోటు

గ్రామీణ తపాలా సిబ్బంది నిరవధిక సమ్మెతో పంపిణీకి అవరోధం
పింఛన్ డబ్బుల కోసం లబ్ధిదారుల ఎదురు చూపులు
పట్టణ ప్రాంతాల్లో బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు
గ్రామీణ ప్రాంతాల్లో
ఇప్పటి వరకు రూ.20 లక్షల వరకు పంపిణీ
తపాలా సిబ్బంది సమ్మె విరమిస్తేనే గానీ చేతికందని వైనం
పింఛన్ల కోసం పోస్టాఫీసుల చుట్టూ ప్రదక్షిణలు
పంపిణీకి ముంచుకొస్తున్న గడువు...

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

ఆసరా ఫించన్ డబ్బుల పంపిణీకి గ్రామీణ తపాలా సిబ్బంది నిరవధిక సమ్మె అవరోధంగా మారింది. జిల్లాలో చాలా వరకు ఆసరా ఫించన్ల పంపిణీ తపాలా కార్యాలయాల ద్వారా జరుగుతోంది. తపాలా సిబ్బంది నిరవధిక సమ్మెతో ఎప్పుడు ఆసరా ఫించన్ డబ్బులు చేతికందుతాయో తెలియక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. తమ డిమాండ్ల సాధన కోసం గ్రామీణ తపాలా సిబ్బంది ఈనెల 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తుండడంతో ఫించన్ డబ్బుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో 1,05,375 ఆసరా లబ్దిదారులున్నారు. వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, బీడీ, చేనేత, గీత కార్మికులకు నెలకు వెయ్యి రూపాయల వంతున పింఛన్ పంపిణీ చేస్తుంటే, దివ్యాంగులకు మాత్రం రూ.1,500 ఫించన్ చెల్లిస్తున్నారు. జూలై నెల ఆసరా పింఛన్లకు సంబంధించి జిల్లాకు ప్రభుత్వం రూ. 12,06,25,000 నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఈనెల 14వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. వరుస సెలవులు రావడంతో ఈనెల 16వ తేదీన బ్యాంకులో నుంచి ఆసరా ఫించన్ డబ్బులు డ్రా చేశారు. అయితే అదే రోజు నుంచి గ్రామీణ తపాలా సిబ్బంది నిరవధిక సమ్మెకు దిగారు. జిల్లాలో చాలా చోట్ల ఆసరా పింఛన్ల పంపిణీ ప్రారంభించలేదు. జిల్లా పరిధిలో 12 సబ్ పోస్టాఫీసులు, 173 బ్రాంచ్ పోస్టాఫీసులున్నాయి. వీటి పరిధిలో 200 మందికి పైగా సిబ్బంది పనిచేస్తున్నారు. తమ డిమాండ్ల సాధన కోసం ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఈనెల 16 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చింది. జిల్లాలో చాలా వరకు బ్రాంచ్ పోస్టాఫీసుల్లో ఈ యూనియన్‌లో సభ్యులైన సిబ్బంది పనిచేస్తున్నారు. యూనియన్ ఇచ్చిన సమ్మె పిలుపుతో వారు విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తున్నారు. కొందరు మాత్రం విధులకు హాజరవుతున్నారు. జిల్లాలో చాలా వరకు ఆసరా ఫించన్లు పోస్టాఫీసుల ద్వారానే పంపిణీ చేస్తున్నారు. మునిసిపాలిటీల పరిధిలో ఆసరా లబ్ధిదారులకు మాత్రం వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా పింఛన్ డబ్బులు జమ చేస్తుండగా, గ్రామీణ ప్రాంతాల్లోని ఆసరా లబ్ధిదారులకు మాత్రం తపాలా కార్యాలయాల ద్వారా పంపిణీ చేస్తున్నారు. వికారాబాద్, తాండూరు మునిసిపాలిటీల పరిధిలో 10,070 మంది ఆసరా లబ్ధిదారులకుమాత్రం వారి బ్యాంకు ఖాతాల్లో పింఛన్ డబ్బులు జమ చేయగా, మిగతా లబ్ధిదారులకు మాత్రం తపాలా సిబ్బంది పంపిణీ చేయాల్సి ఉంది. పదిరోజుల్లోగా ఆసరా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాల్సి ఉంటుంది. జిల్లాలో రూ. 12,06,25,000 నిధులు లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.20 లక్షల పంపిణీ కూడా పూర్తి కాలేదు. ప్రభుత్వం విడుదల చేసిన డబ్బులను నిర్ణీత తడువులోగా లబ్ధిదారులకు పంపిణీ చేయకపోతే తిరిగి ఆ డబ్బులను ప్రభుత్వ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. పింఛన్ తీసుకోని లబ్ధిదారులకు గతనెల పింఛన్‌తో పాటు ఈనెల ఫించన్ డబ్బులు కూడా చెల్లిస్తారు. తపాలా సిబ్బందినిరవధిక సమ్మెతో పింఛన్‌దారులకు ఎప్పుడు డబ్బులు చేతికందుతాయో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి.

ఎదురుచూపులు....

ప్రభుత్వం అందజేసే ఆసరా పింఛన్ డబ్బుల కోసం లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. కొత్త నెల ప్రారంభం కాగానే పింఛన్ డబ్బులు ఎప్పుడు తమ చేతికి అందుతాయని తెలుసుకునేందుకు పోస్టాఫీసుల వద్దకు వచ్చి ఆరా తీస్తుంటారు. సాధారణంగా ఎప్పుడూ పంపిణీ చేసే తేదీల్లో కాకుండా రెండు, మూడు రోజులు ఆలస్యమైతే... అయ్యో ఎంత కష్టం వచ్చింది దేవుడా అంటూ వేదనకు గురవుతుంటారు. ప్రభుత్వం ఇచ్చే పింఛన్ డబ్బులను వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరిమహిళలు, బీడీ, చేనేత, గీతపింఛన్‌దారులు తమఅవసరాలు తీర్చుకునేందుకు ఖర్చు చేసుకుంటారు.తపాలా సిబ్బంది సమ్మె విరమించిన తరువాత ఫించన్లు పంపిణీ చేస్తారా లేక ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఫించన్ల పంపిణీ చేపడతారా అనేది తెలియాలంటే వేచి చూడాల్సిందే.

రూ.87కోట్లతో చేప పిల్లల పంపిణీ

రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి


జిల్లా మత్స్యశాఖ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

మోమిన్‌పేట : రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 93 మత్స్య సహకార సొసైటీల సభ్యులకు రూ.87కోట్లతో 94,36,000 చేప పిల్లలను వంద శాతం సబ్సిడీపై పంపిణీ చేయనున్నట్లు రవాణా శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మోమిన్‌పేట నందివాగు ప్రాజెక్టు వద్ద జిల్లా స్థాయి మత్స్య సహకార సంఘాల సభ్యులకు చేపపిల్లల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు నింపేందుకే, ఆర్థికంగా ఎదుగుదలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తుందన్నారు. మత్స్య సహకార సంఘాల సభ్యులు సామూహిక భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో భవన నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేస్తుండగా లక్ష రూపాయలు సభ్యులు వాటా చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులలో చేపపిల్లలను వదలడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో కులవృత్తులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సాయశక్తుల కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో చెరువులు అధికంగా ఉన్నందున వేల కోట్ల రూపాయలను చేపపిల్లలను పెంచడానికి ఖర్చుచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. చేప పిల్లలను పెంచడానికి మూడు రకాలుగా విభజించి మత్స్యకారులకు చేపపిల్లలను అందజేయనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఉన్న మత్స్య సహకార సంఘాల సభ్యులు అవసరమైన చేపపిల్లల కొరకు సహకార సంఘాల తీర్మాణాలు వెంటనే అందజేయాలని, సహకార సంఘాలు లేనిచోట గ్రామ పంచాయతీ తీర్మాణాలు ఇవ్వవలసి ఉంటుందని వెల్లడించారు. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న ఈ రంగాన్ని మరింతగా పెంపొందించడానికి ప్రభుత్వం మత్స్యకారులను ప్రోత్సహిస్తూ వందశాతం సబ్సిడీపై చేపపిల్లలను అందజేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సంజీవరావు మాట్లాడుతూ, వ్యవసాయానికి సమానంగా ఎదిగే విధంగా చేపలను పెంచి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మత్స్యకారులకు అవసరమైన సదుపాయాలను కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. చేప పిల్లలను చెరువులు, కుంటలు, ప్రాజెక్టులలో ఉదయం పూటనే వదలాలని వివరించారు. అంతకు ముందు జిల్లా మత్స్యశాఖ అధికారి జిల్లా స్థాయి మత్స్యకారుల అవగాహన సదస్సు తమ నియోజకవర్గంలో జరుగుతున్న విషయాన్ని ఎందుకు తెలపలేదని సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మత్స్య శాఖ అధికారి రజనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దివ్య, జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షుడు వెంకటేషం, జాయింట్ కలెక్టర్ సురేష్‌పొద్దార్, ఎంపీపీ నిఖితారెడ్డి, వైస్‌ఎంపీపీ అమరేందర్‌రెడ్డి, తహసీల్దార్ షహదాబేగం, ఎంపీడీవో శైలజారెడ్డి, సర్పంచ్ చంద్రయ్య, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సావిత్రి నరోత్తంరెడ్డి, పార్టీ అధ్యక్షుడు మహంత్‌స్వామి, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు కృష్ణ, సీనియర్ నాయకులు విఠల్, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలి

జిల్లా సైన్స్ అధికారి విశ్వేశ్వర్

తాండూరు రూరల్ : జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ద్వారా విద్యార్థులు విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంపొందించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి విశ్వేశ్వర్ అన్నారు. శుక్రవారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలోని ఠాగూర్ హాల్‌లో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్-2017 ఆధ్వర్యంలో తాండూరు, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, కోడంగల్, బొంరస్‌పేట్, దౌల్తాబాద్ మండలాలకు చెందిన 40మంది ఉపాధ్యాయులు 70 మంది విద్యార్థులతో విజ్ఞాన శాస్త్రంపై అవగాహన కల్పించారు. బాలలు తమలోని సృజనాత్మకతను ప్రదర్శించేందుకు శాస్త్రీయ పద్దతుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేసే సామర్థ్యం పెంచుకుని సమాజానికి ప్రయోజనం చేకూర్చేందుకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులంతా సెప్టెంబర్ 20వ తేదీ లోపు విజ్ఞాన శాస్త్రం పెంపొందించేందుకు ఒక ప్రాజెక్టును తయారు చేసుకోవాలని వివరించారు. ఐదుగురు బాలల ప్రతినిధులతో కూడిన బృందాలు శాస్త్ర సాంకేతిక రంగంలో పరిశోధనలు, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు సమష్టి కృషి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులే కాకుండా 10 నుంచి 17ఏళ్ల లోపు బడిమానేసిన పిల్లలను కూడా ఇలాంటి సమావేశానికి తీసుకురావాలని కోరారు. ఒకవైపు పిల్లల్లో క్షేత్రస్థాయి పరిశోధన, సమాచార సేకరణ, సర్వే పద్దతులు, విశ్లేష సామర్థ్యం, సృజనాత్మకతను ప్రోత్సహించడం, మరోపక్క నిజ జీవితంలో ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కనుగొనేందుకు బాలల ఆచరణాత్మక పరిశోధనలు చేపట్టేలా ఈ సైన్స్ కాంగ్రెస్ ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ప్రాజెక్టు చేసే ముందు మిషన్ భగీరథ ముందు, తర్వాత వచ్చే మార్పులు, తెలంగాణ ఆహార అలవాట్లు, పరిశుభ్రత ఎలా పాటించాలని, ఆహారం వృధా చేయడంపై జాగ్రత్తలు, తదితర ప్రాజెక్టులను తయారు చేసి సెప్టెంబర్ 20లోపు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ వాసు, అకాడమిక్ ప్రతినిధి కమాల్‌రెడ్డి, ఫిజికల్ సైన్స్ ఫోరం ప్రతినిధి లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న విశ్వేశ్వర్



సర్వాయి పాపన్న జయంతికి హాజరైన గౌడ సంఘం బాధ్యులు

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

వికారాబాద్ :పట్టణంలో సర్ధార్ సర్వాయి పాపన్న 367వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ చౌరస్తాలో గౌడసంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జి.రమేష్‌గౌడ్, బుజ్జయ్యగౌడ్, అనంతరాములుగౌడ్, బుచ్చిబాబుగౌడ్, మల్లికార్జున్‌గౌడ్, వెంకటయ్య గౌడ్, ఎం.విజయకుమార్‌గౌడ్, నర్సిములుగౌడ్, పాండుగౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణాగౌడ్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

అనంతగిరి : రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతిచెందిన సంఘటన వికారాబాద్ పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగింది. కొత్తగడికి చెందిన చింతల బోడుగ చెంద్రమ్మ శుక్రవారం రాత్రి సమయం 8.30 గంటల ప్రాంతంలో ఉన్నత పాఠశాల వద్ద రోడ్డు దాటుతుండగా వికారాబాద్ నుంచి నవాబుపేట వైపు వెళుతున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చెంద్రమ్మ(70) అక్కడి కక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంక్షల పేరిట అడ్డంకులు..

టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ కోదండరాం



మాట్లాడుతున్న కోదండరాం

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

రాష్ట్రంలో సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు అవకాశం లేకుండా ఆంక్షల పేరిట అడ్డంకులు సృష్టిస్తున్నారని టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా, తాండూరుకు వెళుతూ మార్గమధ్యంలో వికారాబాద్‌లో కొంతసేపు ఆగిన ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగం అందరికీ మాట్లాడే హక్కు కల్పించిందని, ఈ ఆర్టికల్ ద్వారా సభలు, సమావేశాలు నిర్వహించుకునే హక్కు ఉందన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు రాజ్యాంగం కల్పించిన హక్కును 144, 151, 30 సెక్షన్ల పేరిట ఆంక్షలు విధించి అడ్డుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఆర్టికల్ 19 ప్రకారం రాజ్యాంగం కల్పించిన హక్కును సాధించుకునేందుకు తాము న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సభలు, సమావేశాల్లో వ్యక్తమయ్యే అభిప్రాయాలపై చర్చ జరిగి, తదనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకుంటేనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని అన్నారు. నేరెళ్ల సంఘటనలో బాధితులను పరామర్శించేందుకు వచ్చిన లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ సభకు ప్రభుత్వం అనుమతించలేదని, టీజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సమావేశాన్ని కూడా ఆంక్షల పేరిట అడ్డుకున్నారని ఆరోపించారు. సభలు, సమావేశాలు నిర్వహించడంలో ఎలాంటి దురుద్దేశాలు లేకున్నా... ఆంక్షల పేరిట అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో ఈ విధంగా చేస్తున్నా... ఇది రాజ్యాంగ విరుద్ధమేనని పేర్కొన్నారు. నిజామాబాద్‌లో జరిగే సమావేశానికి హాజరయ్యేందుకు వెళుతున్న తమను మధ్యలో తూప్రాన్ వద్ద అరెస్టు చేశారని ఆరోపించారు. ఆంక్షల పేరిట సభలు, సమావేశాలు నిర్వహించుకోనీయకుండా అడ్డుకోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించునే హక్కు - ప్రభుత్వ ఆంక్షలు అనే అంశంపైన శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు న్యాయవాదులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరవుతారని తెలిపారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గురజాల రవీందర్‌రావు మాట్లాడుతూ, డిగ్రీకళాశాలల్లో దోస్త్ పేరిట నిర్వహిస్తున్న అడ్మిషన్ల ప్రక్రియ గందరగోళంగా మారిందని, మొదటి రెండు విడతల అడ్మిషన్లతో పోలిస్తే 3వ విడత అడ్మిషన్లు చాలా ఆలస్యమయ్యాయని ఆరోపించారు. డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం దోస్త్ ప్రారంభించి ఏడాదైనా ఇంత వరకు నిర్వాహకులకు సరైన అవగాహన రాకపోవడం గమనార్హమని అన్నారు. డిగ్రీ తరగతులు ప్రారంభమై నెల రోజులైనా తమకు ఇంకా సీట్ల కేటాయింపు జరగకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. సమావేశంలో టీజేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు చిగుళ్లపల్లి రమేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గడ్డం రాంచందర్, మఠం బసవ రాజ్, శివప్రసాద్ పాల్గొన్నారు.

కమలేశ్ చంద్ర కమిటీ నివేదికను అమలు చేయాలి

● జీడీఎస్ సంఘ నాయకుల డిమాండ్ ● ఆమనగల్లు సబ్ పోస్టాఫీస్ ఎదుట గ్రామీణ తపాల ఉద్యోగుల నిరసన
● తరలివచ్చిన మూడు జిల్లాలకు చెందిన ఉద్యోగులు ● సీఎం ద్వారా సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళతా : ఎమ్మెల్సీ కసిరెడ్డి
● డిమాండ్లు సాధించే వరకు కాంగ్రెస్ అండ : ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి

ఆమనగల్లు : గ్రామీణ తపాల ఉద్యోగులు న్యాయమైన డిమాండ్ల సాధనకోసం చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఆమనగల్లు పట్టణంలోని సబ్ పోస్టాఫీస్ ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి, కేశంపేట, నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ, వంగూరు, మార్చాల, కల్వకుర్తి, తెల్కపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ సబ్ పోస్టాఫీసు పరిధిలోని గ్రామీణ తపాల ఉద్యోగులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. వనపర్తి డివిజన్ కార్యదర్శి జి.శంకరయ్య నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమ్మె శిబిరాన్ని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి వేర్వేరుగా సందర్శించి సమ్మెలో పాల్గొన్న గ్రామీణ తపాల ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను ఈ సందర్భంగా జీడీఎస్ సంఘం నాయకులు వారికి అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా గ్రామీణ తపాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. వారి డిమాండ్లు పరిష్కరించే వరకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలుస్తుందని ఉద్ఘాటించారు. జీడీఎస్‌ల పని పరిస్థితులు, వేతనాల పరిశీలన కోసం నియమించబడిన కమలేశ్ చంద్ర కమిటీ రిపోర్ట్‌ను వెంటనే అమలుపరచాలనీ, 8 గంటల పనిని కల్పించి సివిల్ సర్వెంట్స్ హోదా కల్పించాలనీ, ఢిల్లీ, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పులకు అనుగుణంగా పెన్షన్ సౌకర్యం కల్పించి, పని ఒత్తిడి తగ్గించాలని ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి శంకరయ్య, కోశాధికారి చిన్నయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ డిమాండ్ చేశారు. శిబిరాన్ని మాడ్గుల సింగిల్ విండో చైర్మన్ మోహన్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, యాదయ్య, విజయవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కృష్ణనాయక్, కృష్ణ యాదవ్, సురేశ్‌నాయక్, కానుగల దశరథ సందర్శించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు విష్ణుమూర్తి, కార్యవర్గ సభ్యుడు రమేశ్‌గౌడ్, కె.ఎస్.యాదయ్య, రాజేందర్‌రెడ్డి, రాజీవ్‌రెడ్డి, యాదయ్య, మొగులమ్మ, రమాదేవి, ప్రియాంక, వెంకటమ్మ, లాలు, నిరంజన్, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి జాతీయ స్థాయి లగోరి క్రీడలు

ఏర్పాట్లు చేసిన లగోరి ఫెడరేషన్ నిర్వాహకులు

అనంతగిరి : జాతీయ స్థాయి లగోరి క్రీడలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. శనివారం ఉదయం 9గంటలకు ఈ క్రీడలు ప్రారంభం కానున్నాయి. 20 రాష్ట్రాల నుంచి జట్లు పాల్గొంటున్నాయని లగోరి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నవీన్ తెలిపారు. ఈ క్రీడలను జిల్లా కలెక్టర్ దివ్య ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు.

జాతీయ క్రీడలకు సహకరించని పురపాలక అధికారులు

మొదటి సారిగా జాతీయ స్థాయి క్రీడలు వికారాబాద్‌లో నిర్వహిస్తున్నా వికారాబాద్ పురపాక సంఘం క్రీడా పోటీలకు సహకరించడం లేదు. క్రీడలు నిర్వహించే బ్లాక్ గ్రౌండ్‌లో పిచ్చిమొక్కలు తొలగించేందుకు మునిసిపల్ సిబ్బందిని పంపాలని ఫెడరేషన్ తరుపు నుంచి కోరినా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో కూలీల సహాయంతో మైదానాన్ని శుభ్రం చేశారు.

హజ్‌యాత్రకు బయలుదేరిన యాత్రికులు



పచ్చ జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తున్న ఆజం అలీ

శంషాబాద్ : అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఉమ్రా, అల్‌మిజాన్ హజ్ యాత్రకు శుక్రవారం యాత్రికులు బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలోని పలుజిల్లాకు చెందిన 54 మంది ప్రయాణికులను యాత్ర కన్వీనర్ ఫయ్యాజ్ తీసుకెళుతున్నారు. యాత్రికుల బృందానికి ఎయిర్‌పోర్టులోని డిపార్చర్‌లో టీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జెండా ఊపి ప్రారంభించారు.

సైక్లింగ్‌లో గిన్నిస్ రికార్డు సాధించడమే లక్ష్యం

భాను సందీప్‌రెడ్డి

తాండూరు రూరల్ : సైక్లింగ్‌లో భారతదేశమంతా పర్యటించి గిన్నిస్ రికార్డు సృష్టించడమే లక్ష్యమని హైదరాబాద్ నగరం జీడిమెట్లకు చెందిన భాను సందీప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రికి సైక్లింగ్‌లో భాగంగా తాండూరుకు పర్యటించారు. భద్రేశ్వరదేవాలయంలో భద్రేశ్వరున్ని దర్శించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. మార్చి 26న సైకిల్ పర్యటన కోసం బయల్దేరానని, మొదటగా తమిళనాడు, పాండిచేరి, కేరళ, గోవా తదితర రాష్ట్రాల్లో పర్యటించానని చెప్పారు. ఇప్పటి వరకు 22 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలు పర్యటించి పర్యావరణ పరిరక్షణ, ట్రాఫిక్, ఆ రాష్ట్రాల నిబంధనలు, సైక్లింగ్ వంటి విషయాలపై సమగ్ర అధ్యయనం చేసి ఒక డాక్యుమెంట్ తయారు చేసి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. భారత దేశంలోని రాష్ట్రాలన్ని పర్యటించి ఏ రాష్ట్రంలో ఎలాంటి భాష మాట్లాడుతున్నారు, ప్రభుత్వ పథకాలు ఏ విధంగా కొనసాగుతున్నాయి, రవాణా వ్యవస్థ ఏ విధంగా ఉంది, శాంతి భద్రతలు వంటి విషయాలపై అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో జొల్లు ప్రవీణ్ తదితరులన్నారు.



తాండూరులోని భద్రేశ్వరస్వామి దేవాలయం వద్ద సైకిల్‌పై భాను సందీప్‌రెడ్డి

దేవాలయ భూములనులాక్కుంటే ఊరుకునేదిలేదు

రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి వెంకటరాములు

యాచారం : దేవాలయ భూములు లాక్కుంటే చూస్తూ ఊరు కునేది లేదని వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకటరాములు అన్నారు. దేవాలయ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతుల నుంచి లాక్కోవడం కోసమే కాస్తు కాలంలో రైతుల పేర్లను రాయడంలేదు. ఏళ్లతరబడి దేవాలయ భూములపై ఆధారపడిన రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం యాచారం మండల తహసీల్దార్ కార్యాయలం ఎదుట నందివనపర్తి, తాడిపర్తి, కుర్మిద్ద, నజ్దిక్ సింగారం గ్రామాల దేవాలయ భూముల కౌలు రైతులు జరిపిన ధర్నాలో వెంకటరాములు మాట్లాడారు. ధర్నాలో కె.జగన్, పి.అంజయ్య, జి.రాంచందర్, బోడ కృష్ణ, పి.బ్రహ్మయ్య, స్వామి, నర్సింహ పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చంద్రయ్యగౌడ్



యాలాల : తెలంగాణ రాష్ట్ర డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా యాలాల మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన చంద్రయ్యగౌడ్ ఎన్నికయ్యారు. ఈమేరకు ఆయనను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ శుక్రవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రయ్యగౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో డీఎస్సీ అభ్యర్థుల సంఖ్య రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్వ్యూ



తాగునీటి సమస్య రానివ్వం

అగ్గనూరు సర్పంచ్ విజయలక్ష్మీ

యాలాల : గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నామని యాలాల మండలం అగ్గనూరు సర్పంచ్ విజయలక్ష్మీ పేర్కొన్నారు. దీనికోసం గత నెలలో రూ.10లక్షలతో కొడంగల్‌కు తాగు నీరు సరఫరా చేసే కాగ్నా పంప్‌హౌస్ ద్వారా ప్రత్యేకంగా పైప్‌లైన్ ఏర్పాటుచేసి తాగునీటిని అందిస్తున్నామని చెప్పారు.

ప్ర : మీరు సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్ని లక్షలతో గ్రామాభివృద్ధి చేపట్టారు?

జ : సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుంచి గ్రామంలో సుమారు రూ.90లక్షలతో గ్రామాభివృద్ధి చేపట్టడం జరిగింది. సర్వ శిక్షా అభియాన్ ద్వారా రూ.30లక్షలతో పాఠశాలల్లో అదనపు తరగతి గదులు నిర్మించడం జరిగింది. గ్రామంలోని పలు కాలనీల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలు చేపట్టాము.

ప్ర : వర్షాకాలంలో మురుగు కాల్వలను శుభ్రం చేయిస్తున్నారా?

జ : గ్రామంలోని అన్ని కాలనీల్లోని మురుగు కాల్వలను శుభ్రం చేయించాము. ప్రజలు ఈగలు, దోమల వల్ల రోగాల బారిన పడకుండా బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించాము.

ప్ర : నెల రోజుల వరకు గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. సమస్యను ఎలా పరిష్కరించారు?

జ : రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి సహాయ సహకారాలతో కాగ్నా పంప్‌హౌస్ నుంచి కొడంగల్‌కు వెళ్లే పైప్‌లైన్ ద్వారా గ్రామానికి రూ.10లక్షలు వెచ్చించి పైప్‌లైన్ ఏర్పాటుచేసి తాగు నీటిని అందిస్తున్నాము.

ప్ర : కొన్ని కాలనీల్లో స్ట్రీట్ లైట్లు సక్రమంగా లేవు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ : ఎస్సీ, బీసీ కాలనీల్లో కొంతవరకు స్ట్రీట్ లైట్లు లేని విషయం వాస్తవమే. వాటి స్థానంలో ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ ద్వారా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసి రాత్రివేళల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూస్తున్నాము.

ఎక్మాయిలో ఆత్మహత్యపై తాండూరు సబ్ కలెక్టర్ విచారణ

బషీరాబాద్ : బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామంలో ఈనెల 2న రైతు పోశమొళ్ల శామప్ప(45) అప్పుల బాధతో పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకోవడంపై తాండూరు సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్ శుక్రవారం విచారణ జరిపారు. మృతుని భార్య, కుంటుంబీకులతో రైతు ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీశారు. ఎక్కడెక్కడ అప్పులున్నాయనే దానిపై వివరాలు సేకరించి నమోదు చేసుకున్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మళ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది టీఆర్ఎస్ ప్రభుత్వమే
- కార్యకర్తల సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను ప్రతి టీఆర్ఎస్ కార్యకర్త గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రజలకు క్లుప్తంగా వివరించాలని రవాణ శాఖమంత్రి పి.మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ముందుగా టీఆర్ఎస్ జెండాను ఎగురవేసిన అనంతరం కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. తాండూరు నియోజకవర్గంలోనే తాండూరు మండలానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నామన్నారు. 30ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నారాయణపూర్, గోనూరు, వీర్‌శెట్టిపల్లి బ్రిడ్జీలకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తాండూరు ప్రాంతాన్ని అభివృద్ధిపరిచేందుకు అడిగిన వెంటనే రూ.100కోట్లు ఔటర్ రింగ్ రోడ్డు కోసం మంజూరు చేశారన్నారు. త్వరలోనే భూములు కోల్పోయిన రైతులందరికీ పరిహారం డబ్బులు అందజేస్తామన్నారు. మూడునెలలకోసారి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, సమావేశంలో కార్యకర్తలు ప్రభుత్వ పథకాల గురించి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి వివరించినప్పుడు పార్టీ మరింత పట్టు సాధిస్తుందన్నారు. ఇటీవల పార్టీ అభివృద్ధి కోసం బషీరాబాద్, యాలాల, తాండూరు మండలాల్లో పర్యటించి ఆయా మండలాల్లో కార్యకర్తలతో సమావేశమైనట్లు ఆయన చెప్పారు. త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో సమావేశం నిర్వహిస్తామని మంత్రి వివరించారు. రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ మరోమారు అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తంరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల మాధవరెడ్డి, జడ్పీటీసీ రవీందర్‌గౌడ్, ఎంపీపీ కె.లక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ శేఖర్, టీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి వడ్డె శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు రాందాస్, మార్కెట్ కమిటీ డైరక్టర్లు విజయ్‌కుమార్, మల్లప్ప, హమిద్, రేణుక ఎల్లమ్మ దేవాలయం చైర్మన్ బసిరెడ్డి, మాజీ ఎంపీపీ రాంలింగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజప్ప, టీఆర్ఎస్ నాయకులు గని కార్మిక సంఘం అధ్యక్షుడు రాములు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఇస్మాయిల్, ఎంపీటీసీలు వసంత్‌కుమార్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు హేమంత్‌కుమార్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి నాయకులే లేరు

పెద్దేముల్ : కాంగ్రెస్ పార్టీకి అసలు నాయకులే లేరు. ఇంకా వారు ఎన్నికల్లో ఎలా గెలుస్తారు. వారు గెలుస్తామనేది కేవలం కలలోనే అని మంత్రి మహేందర్‌రెడ్డి వెల్లడించారు. పెద్దేముల్ మండల కేంద్రంలో శుక్రవారం టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో బషీరాబాద్ మండలంలోని జీవన్గి బ్రిడ్జి నిర్మాణం కోసం శంఖుస్థాపన చేసి నిర్మించకుండా అలాగే వదిలేశారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడమే అభివృద్ధి చేయడం వారికి సాధ్యం కాదని అన్నారు. త్వరలో 500 మంది జనాభా ఉన్న తండాలను పంచాయతీలుగా చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్య మౌలిక వసతుల కల్పన సంస్థ చైర్మన్ పర్యాద క్రిష్ణమూర్తి, ఎంపీపీ వాణిశ్రీ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కరణం పురుషోత్తంరావు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుజ్జమ్మ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కిషన్‌రావు, యువజన విభాగం అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి (రాజు), కొమ్ము గోపాల్‌రెడ్డి, క్రిష్ణగౌడ్, జనగాం విజయ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, ఎర్రబాలప్ప, కుమ్మరి విఠల్ పాల్గొన్నారు.

శాంతియుతంగా వినాయక నిమజ్జనాన్ని జరుపుకోవాలి

ఎంపీపీ సాయన్నగౌడ్



పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సాయన్నగౌడ్

యాలాల : గ్రామాల్లో యువకులు వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా సామరస్యంగా జరుపుకోవాలని యాలాల ఎంపీపీ సాయన్నగౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం యాలాల ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో యాలాల పోలీసు స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ సాయన్నగౌడ్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ఎంతో పవిత్రమైనవని, ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలందుకున్న వినాయక నిమజ్జనాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సామరస్యంతో నిమజ్జన కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం వద్ద బందోబస్తును ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత నిమజ్జనం రోజు కార్యక్రమాల్లో మద్యం సేవించరాదని, ఎవరైనా మద్యం సేవించి ద్విచక్రవాహనాలపై వెళితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాత్రి 10 గంటలలోపే మంటపాల వద్ద సౌండ్‌బాక్సులను నిలిపివేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సిద్రాల శ్రీనివాస్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బాలేశ్వర్‌గుప్తా, టీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అనంతయ్య ముదిరాజ్, కమాల్‌పూర్ ఎంపీటీసీ వీరేశం, సంగెం సర్పంచ్ హన్మంతు, తిమ్మాయిపల్లి ఎంపీటీసీ రాజు, రాఘవాపూర్ సర్పంచ్‌లు వెంకటయ్య, లక్ష్మణ్‌నాయక్, ఆటో డ్రైవర్లు వివిధ గ్రామాల వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ పాపన్నగౌడ్ జయంతి



పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న గౌడ సోదరులు

తాండూరు : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని తాండూరులో శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు గౌడ సంఘం అధ్యక్షుడు రాజుగౌడ్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ సమాజంలో జరుగుతున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా రాజ్యాధికారం కోసం పోరాడి గోల్కొండను పాలించిన గొప్ప వ్యక్తిగా కొనియాడారు. జడ్పీటీసీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ కోసం తాండూరు పట్టణంలో విగ్రహ ప్రతిష్ఠకు స్థలాన్ని, విగ్రహాన్ని ఇప్పించే విధంగా మంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ జయంతిని ప్రతి మండలకేంద్రాల్లో జరుపుకునే విధంగా సంఘం కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్‌గౌడ్, హరిగౌడ్, ప్రభాకర్‌గౌడ్, మనోజ్‌గౌడ్, నారాయణగౌడ్, రాజన్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో...

బషీరాబాద్ : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367 జయంతిని పురస్కరించుకుని బషీరాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ ఆధ్వర్యంలో గౌడ్ సోదరులు పాన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నర్సింహులుగౌడ్ మాట్లాడుతూ సర్దార్ పాపన్నగౌడ్ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదురించి కులమతాలకు అనుగుణంగా న్యాయం చేసే విధంగా రాజ్యాధికారం కోసం పోరాడిన గొప్ప వ్యక్తిగా చరిత్రకెక్కారన్నారు. బషీరాబాద్ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్టాపనకు తనవంతు కృషిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత సంఘం మండలాధ్యక్షులు కె.నర్సింహులు గౌడ్, ప్రధానకార్యదర్శి పండిత్‌గౌడ్, సలహాదారు చిన్న కాశప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ దస్తయ్యగౌడ్, సభ్యులు అంజియ్యగౌడ్, శామయ్యగౌడ్, రమేష్‌గౌడ్, అనిల్‌గౌడ్, యూత్ వైస్ ప్రెసిడెంట్ రాజుగౌడ్, కిష్టయ్యగౌడ్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీ-ఫాం టికెట్ ఎవరికి ఇస్తే వారికే ఓటు వేయండి

కార్యకర్తల సమావేశంలో మాజీ డీసీసీబీ చైర్మన్ లక్ష్మారెడ్డి



రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తాండూరు రూరల్ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి బీ-ఫాం టికెట్ ఎవరికి ఇస్తే వారికే ఓటు వేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం తాండూరు మండలం కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. తాండూరు మండలంలో పర్యటన కోసం కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ దేవాలయం నుంచి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అనంతరం కొత్లాపూర్ గ్రామంలో మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ గోపాల్ ఇంటి వద్ద లక్ష్మారెడ్డి మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో ముందుకెళుతుందని, ప్రభుత్వాన్ని నమ్మరాదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎక్కడ అమలుచేయలేదని ఆయన విమర్శించారు. మిషన్ భగీరథ పథకం పేరుతో కోట్లాది రూపాయలు కేసీఆర్ కుటుంబమే కాజేస్తుందని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మూడున్నరేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ఈ విషయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు ఎండగట్టాలన్నారు. డాక్టర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే కాంగ్రెస్ నాయకులకే ఓటు వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారా మహిపాల్‌రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసాచారి, మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ గోపాల్, మాజీ ఎంపీటీసీ రాముునాయక్, న్యాయవాది శేఖర్‌రెడ్డి, వడ్ల మల్లేశంలు పాల్గొన్నారు.

- భక్తుల మండపాల్లో కొలువుతీరేందుకు తరలుతున్న గణనాథులు
- చిన్న సైజు నుంచి భారీ విగ్రహాల తయారీ
- ఏడాదిపాటు శ్రమించాల్సిందే..
- నోట్ల రద్దు ప్రభావంతో కొనుగోళ్లు తగ్గాయంటున్న తయారీదారులు

వందేహం గణనాయకమ్



మేడ్చల్: మరో వారం రోజుల్లో రానున్న వినాయకచవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక విగ్రహాల అమ్మకాలు ఊపందుకున్నాయి. గణేష్ పండుగను పురస్కరించుకుని ఉండే హడావుడి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చిన్న పిల్లల నుండి పెద్దవారి వరకు వినాయకుడిని నెలకొల్పే పనుల్లో బిజీగా ఉంటారు. పర్వదినంకు వారం రోజుల ముందు నుండే వినాయకుడిని నెలకొల్పేందుకు అంతా సిద్ధం చేసుకుంటారు. ముఖ్యంగా యువకుల ఉత్సాహం గురించి తెలియందికాదు. హిందువుల అతిపెద్ద పండుగల్లో ఒకటైనా వినాయకచవితి సందర్భంగా తొమ్మిది రోజుల పాటు వీది వీదినా ఇంటింటా గణేష్ పేరు మారుమోగాల్సిందే. నవరాత్రులు భక్తుల పూజలు అందుకునేందుకు గణేశుడి విగ్రహాలను తయారీదారులు సిద్ధం చేశారు. ఆకట్టుకునే వివిధ రూపాల్లో గణనాధుడి విగ్రహాలను రూపొందించారు. నగర శివారు ప్రాంతమైన మేడ్చల్‌లో మేడ్చల్ పట్టణానికి ఇరువైపులా జాతీయ రహదారి వెంబడి గణేశుడి విగ్రహాల తయారీదారులు సంవత్సరం పాటు శ్రమకోర్చి తయారు చేస్తారు. రాజస్థాన్‌కు చెందిన వీరు వినాయకచవితి పర్వదినం ముగిసిన మూడు నెలల తర్వాత మళ్లీ విగ్రహాలను తయారు చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. దాదాపు 8 నెలల పాటు శ్రమించి వివిధ ఆకృతుల్లో వినాయక విగ్రహాలను తయారు చేస్తారు. ఒక్కో కుటుంబ సభ్యులు జాతీయరహదారి పక్కనే ప్రత్యేకంగా గూడారాలు వేసుకుని విగ్రహాలను తయారు చేస్తారు. సంవత్సరం పాటు వారికి ఇదే పని ఉంటుంది. కుటుంబం మొత్తం విగ్రహాల తయారీ పనిలో నిమగ్నమవుతారు. మేడ్చల్ పట్టణ శివారులో జాతీయరహదారి వెంబడి అత్వెల్లి సమీపంలో, ఇసుకబావి వద్ద వినాయక విగ్రహాలను పెద్ద ఎత్తున తయారు చేస్తారు. మేడ్చల్‌కు 50 కిలోమీటర్ల దూరంలో గల వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి ఇక్కడ విగ్రహాలను కొనుగోలు చేసి వాహనాల్లో తీసుకువెళ్తుంటారు. చిన్న సైజు నుండి భారీ సైజులో గల విగ్రహాలను కూడా ఇక్కడ తయారు చేస్తారు. 1500 నుంచి 15 వేల వరకు విగ్రహం సైజును బట్టి ధర ఉంటుంది. గణేష్ పండుగ మరో వారం రోజులే ఉండటంతో పలు గ్రామాల వారు ఇప్పటికే విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. వేల సంఖ్యలో విగ్రహాలు ఇక్కడి నుండి వివిధ ప్రాంతాలకు తరలివెళ్తుంటాయి. పూజలకు మట్టి విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని ప్రభుత్వం ఓ వైపు ప్రచారం చేస్తున్నా మండపాల్లో నెలకొల్పేందుకు మాత్రం నిర్వాహకులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసయానాలతో తయారు చేసిన విగ్రహాల వైపుకే మొగ్గు చూపుతున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు ముందుగానే విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. మేడ్చల్ జిల్లాతో పాటు మెదక్ జిల్లాలోని పలు గ్రామాల నుంచి విగ్రహాల కోసం ఇక్కడకు వస్తుంటారు. విగ్రహం సైజును బట్టి మండపం తయారు చేసుకునే విధంగా ముందుగా విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. వినాయకచవితి పర్వదినంకు రెండు, మూడు రోజుల ముందు ఇక్కడ పెద్ద ఎత్తున సందడి నెలకొంటుంది. పండుగ మరో రోజు ఉందనగా విగ్రహాల కోసం పెద్ద ఎత్తున తరలివస్తుంటారు. దీంతో జాతీయరహదారి వెంబడి పెద్ద ఎత్తున వాహనాలు నిలిచివుంటాయి. నగరంలోని బోయిన్‌పల్లి, సుచిత్ర, కొంపల్లి ప్రాంతాల నుండి విగ్రహాల కోసం ఇక్కడకు వస్తుంటారు. విగ్రహాల తయారీదారులు ఇప్పటికే వేలాది విగ్రహాలను వివిధ ఆకృతుల్లో తయారు చేసి గూడారాల్లో సిద్ధంగా ఉంచారు. రెండు, మూడు సంవత్సరాల నుంచి వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పాటు ఆర్థిక పరిస్థితులతో విగ్రహాల కొనుగోళ్లు తగ్గడం ప్రారంభమైంది. ఈ ఏడాదైనా పెద్ద ఎత్తున విగ్రహాలు అమ్మకాలు జరిగి ఏడాదిపాటు శ్రమకు లాభం చేకూరుతుందోనని విగ్రహ తయారీదారులు ఆశతో చూస్తున్నారు.




విగ్రహాన్ని తయారు చేస్తూ, రంగులు దిద్దుతున్న కళాకారులు

నోట్ల రద్దు ప్రభావంతో కొనుగోళ్లు తగ్గాయి



నోట్ల రద్దు ప్రభావంతో వినాయక విగ్రహాల కొనుగోళ్లు తగ్గాయి. ఇప్పటికే దాదాపు 50 శాతం విగ్రహాలకు అడ్వాన్స్ ముట్టేవి. పండుగ మరో వారం రోజులే ఉన్నప్పటికీ 20 శాతం కూడా ముట్టలేదు. రెండు మూడేళ్ల నుంచి వ్యాపారం పెద్దగా ఆశా జనకంగా లేదు. సంవత్సరం పాటు ఆడా, మగా తేడా లేకుండా అందరం కష్టపడాల్సిందే. ఈ ఏడాదైనా లాభాలు వస్తాయనే పరిస్థితులు కనిపించడం లేదు. ఇది తప్ప వేరే వృత్తి చేయలేం.

\- మంగీలాల్, తయారీదారుడు

మట్టి వినాయకులకు భలే క్రేజీ

- చాలగూడెం కేంద్రంగా ముమ్మరంగా సాగుతున్న తయారీ
- కుమ్మరి స్వామి మట్టి వినాయకుల తయారీలో దిట్ట



చాపలగుడెంలో తయారు చేసిన మట్టి విగ్రహాలు

కులకచర్ల: కాలుష్యరహిత మట్టి వినాయక విగ్రహాల తయారీ ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కులకచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని చాపలగుడెం గ్రామానికి చెందిన కుమ్మరి స్వామి గత ఐదేళ్ల నుంచి కాలుష్య రహిత మట్టి విగ్రహాల తయారీ చేపడుతున్నారు. వీరు తయారు చేసిన పలు రకాల మట్టి వినాయక విగ్రహాలను హైదరాబాద్, విజయవాడ ఇతర పట్టణ ప్రాంతాలకు తరలించి విక్రయిస్తారు. మట్టి విగ్రహాల తయారీ వీరికి కుటీర పరిశ్రమగా మారింది. వీరి కుటుంబంతో పాటు మట్టి విగ్రహాల తయారీలో రోజుకు 40 మంది కూలీలకు పైగా పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారు. ఇప్పటి వరకు చిన్న వినాయక విగ్రహాలు 30 వేలు, పెద్ద విగ్రహాలు 15 వందలు తయారు చేసి విక్రయించేందుకు సిద్ధంగా ఉంచారు. ఈ విగ్రహాల తయారీకి ఈ ప్రాంత కుంటలలోని ఒండ్రుమట్టిని ఉపయోగిస్తున్నారు. విగ్రహాలను నీటిలో నిమగ్నం చేయగానే కరిగి మట్టిగా మారుతాయి. వీటి ద్వారా ఎలాంటి కాలుష్యం రాదు. ఇక్కడ తయారు చేసే మట్టి విగ్రహాలలో ప్రధానంగా హైదరాబాద్ ఉడా సంస్థ వారికి సరఫారా చేస్తున్నారు. వినాయక మట్టి విగ్రహాల తయారీకి కేరాఫ్‌గా చాపలగుడెం మారింది. కాలుష్య రహిత మట్టి వినాయక విగ్రహాల తయారీకి రుణ సహాయం కల్పించేందుకు ఖాదీ బోర్డు ముందుకు వచ్చింది. ఈ ప్రాంత ప్రజలు కూడా అత్యంత మట్టి విగ్రహాలను నెలకొల్పుతున్నారు. కాలుష్యరహిత మట్టి విగ్రహాలను నెలకోల్పాలని ప్రభుత్వం చే స్తున్న ప్రచారంతో ఇక్కడి మట్టి విగ్రహాలకు గుర్తింపు లభించింది. ఈ నెల 25న వినాయక చవితి సందర్భంగా ఇప్పటికే తయారు చేసిన వేలాది మట్టి వినాయక విగ్రహాలను హైదరాబాద్, విజయవాడ ప్రాంతాలకు తరలించారు.




మట్టి విగ్రహాలు తయారు చేస్తున్న కూలీలు, మట్టితో తయారు చేసిన పెద్ద విగ్రహం

పలువురికి ఉపాధి కల్పిస్తున్నాం



మట్టి వినాయక విగ్రహాల తయారీలో పలువురికి ఉపాధి కల్పిస్తున్నాం. ఇక్కడ తయారు చేస్తున్న మట్టి విగ్రహాలు పూర్తిగా కాలుష్య రహిత విగ్రహాలు. నీటిలో వేయగానే కరిగిపోతాయి. వేస్తున్న రంగులతో ఇబ్బందులు ఉండవు. విగ్రహాల తయారీకి ప్రభుత్వ ప్రోత్సాహం కల్పిస్తుంది. మట్టి విగ్రహాల ఏర్పాటుపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం.

\-కుమ్మరి స్వామి

చెదిరిపోని జీవితానికి సాక్ష్యం





నిన్నటి రాగ రంజితాలను హృదయంగమంలా మలిచే సరాగం.. గత కాలపు వైభవాలను గుర్తుకు తెచ్చే సజీవ చిత్రం.. గడిచిపోయిన కాలంలో మధురస్మృతులను మదిలో ముద్రించే చెరిగిపోని జ్ఞాపకం ఫొటో. ఉద్యోగాలు, వ్యాపారాలు ఇతరత్రా వ్యాపకాలతో క్షణం తీరిక లేకుండా గడిపే నేటి తరానికి ఫొటోగ్రఫీ అనేది ఒక హాబీగా, మానసిక ఉల్లాసం, రిలాక్సేషన్‌కు దోహదపడే ఉపకరణంగా మారింది. ఫొటో అనేది ఒక్క క్షణంలో మన ఆలోచనల్ని కొన్ని సంవత్సరాల పాటు వెనక్కి తీసుకువెళ్తుంది. ఫొటోగ్రఫీ ప్రాముఖ్యతను అందరికీ అవగాహన కల్గించడానికి ప్రతి ఏటా ఆగస్టు 19న అంతర్జాతీయ ఫొటోగ్రఫీ డేగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

- వికారాబాద్ (ఫీచర్స్), కీసర

● నేడు అంతర్జాతీయ ఫొటోగ్రఫీ డే(ఛాయాచిత్ర దినోత్సవం) ● బతుకు సిత్రంలో చిత్రం చెప్పే సంగతులెన్నో..

● యువతకు ఉపాధి బాట చూపిస్తున్న ఫొటోగ్రఫీ ● బ్లాక్ అండ్ వైట్ నుంచి డిజిటల్ చిత్రాల దాకా..

ఈ రోజునే ఎందుకంటే..

లూయిస్ డగేర్ అనే ప్రఖ్యాత విజ్ఞాన శాస్త్ర పరిశోధకుడు మొదటిసారిగా ఫొటోగ్రఫీపై ప్రయోగ్మాతక (ప్రాక్టికల్ మెథడ్) పరిశోధనలకు శ్రీకారం చుట్టాడు. ఆయన 1829లో తన సహ శాస్త్రవేత్త అయిన జోసెఫ్ నైస్‌ఫోర్‌తో కలిసి ఫొటోగ్రఫీపై విస్తృత పరిశోధనలకు నడుం బిగించాడు. అలా వారిరువురి పరిశోధనలు ఏళ్ల తరబడి కొనసాగిన అనంతరం.. శాస్త్రవేత్త డగేర్ అందరికీ అనువైన, ప్రాక్టికల్‌గా వినియోగించడానికి వీలున్న ఫొటోగ్రఫీ విధానాలను(డగేరోటైప్) ప్రపంచానికి పరిచయం చేశాడు. తన ఆవిష్కరణలను ఆయన 1839 ఆగస్టు 19న ఫ్రెంచ్ అకాడెమీ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో నిపుణుల ముందు ఉంచారు. డగేర్ ఆవిష్కరణలకు అందరి ఆమోదం లభించిన కారణంగా ఏటా ఈ రోజును ఫొటోగ్రఫీ డేగా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

ఫొటోగ్రఫీ అంటే..

ఫొటోలు, వీడియోలను రేడియో-సెన్సిటివ్ పధార్థాలపై(ఫొటో పేపర్, ఫ్లాఫ్ డ్రైవ్, హార్డ్ డిస్క్) రికార్డు చేయడాన్నే ఫొటోగ్రఫీ అంటారు. ప్రస్తుత సమాజంలో ఫొటోగ్రఫీని వినోదం, వ్యాపార రంగాలతో పాటు సైన్స్ ప్రయోగాలు, కళలు, మాన్యుఫ్యాక్చరింగ్(ఉత్పత్తి) రంగాల్లోనూ విరివిగా వాడుతున్నారు. ఫొటోగ్రఫీ అనే పదం గ్రీకు భాషకు చెందినది. దీనికి డ్రాయింగ్ విత్ లైట్ అని అర్థం. ప్రారంభంలో బ్లాక్ అండ్ వైట్ ఫొటోలు, వీడియోలు మాత్రమే తీసేవారు. కానీ కాలగమనంలో నూతన టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో కలర్ ఫొటోగ్రఫీ అందుబాటులోకి వచ్చింది. దీనినే డిజిటల్ ఫొటోగ్రఫీ అని సంభోదిస్తున్నాం.

చరిత్రలో ఫొటోగ్రఫీ ప్రస్థానం

చైనీస్ ఫిలాసఫర్ మొట్రై, గ్రీకు గణిత శాస్త్రవేత్త అరిస్టాటిల్ క్రీస్తు పూర్వం 4-5 శతాబ్దాలలోనే పిన్‌హోల్ కెమెరా గురించి వివరించారు. 6వ శతాబ్దంలో బైజంటీస్‌కు చెందిన అంథెమీయస్ అనే శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం అబ్స్క్యురా కెమెరాను ఉపయోగించాడు. 1568లో డేనియల్ బార్బరో అనే శాస్త్రవేత్త ఫొటోగ్రఫీకి సంబంధించిన డయాఫ్రం గురించి వివరించాడు. విల్ హెల్మ్ హాంబర్గ్ అనే ప్రముఖుడు ఫొటోకెమికల్ ఎఫెక్ట్‌ను వివరించాడు. జూనెజ్ పుహార్ అనే శాస్త్రవేత్త 1841లో గ్లాస్‌పై ఫొటోగ్రాఫ్స్ తీసే ప్రక్రియను కనిపెట్టాడు.

యువతకు ఉపాధి మార్గం

మారుతున్న సమాజ పోకడలకు అనుగుణంగా ఫొటో, వీడియోగ్రాఫర్లకు మంచి డిమాండ్ ఏర్పడింది. ఈ కారణంగా ఒకప్పుడు నగరాలకు, పట్టణాలకే పరిమితమైన డిజిటల్ ఫొటోస్టూడియోలు నేడు గ్రామాలకు సైతం విస్తరించాయి. చాలా మంది నిరుద్యోగ యువతీ, యువకులు ఫొటోగ్రఫీనే ఉపాధిగా మలచుకుంటున్నారు. సొంతంగా ఫొటోస్టూడియోలను ఏర్పాటు చేసుకొని స్వశక్తితో పైకి రావడానికి ప్రయత్నిస్తున్నారు. అంతే కాకుండా తాము ఉపాధి పొందుతూనే ఇంకొంతమందికి బతుకుదెరువు చూపిస్తున్నారు. ఈ రకంగా ఔత్సాహిక యువకులు తమ కాళ్లపై తాము నిలబడడానికి, జీవితంలో స్థిరపడడానికి ఫొటోగ్రఫీ చక్కటి సాధనంగా మారింది.

సులభమైన మార్కెటింగ్ సాధనం

రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే వారికి, భారీ భవన నిర్మాణ సంస్థలకు, కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రచారం చేసుకోవడానికి ఫొ టో ఒక సులభమైన మార్కెటింగ్ సాధనంగా ఉపయోగపడుతోంది. ఫ్యాషన్ ప్రపంచంలో వస్తున్న లేటెస్ట్ ట్రెండ్‌లు, కొత్త కొత్త స్టైల్స్‌ను ప్రమోట్ చేయడానికి ఇదో చక్కటి ప్రచార సాధనమైంది. స్వయంగా వెళ్లి వీక్షించడానికి వీలుకాని ప్రదేశాలను, వస్తువులను సులభంగా అందరికీ చూపెట్టేందుకు ఫొటోను మించిన సాధనం మరొకటి లేదు.

జిల్లాలో 250 ఫొటో స్టూడియోలు

వికారాబాద్ జిల్లాలోని 18 మండలాల్లో చిన్నా, పెద్దా కలుపుకొని 250 వరకు ఫొటో స్టూడియోలు ఉన్నాయి. నిర్వాహకులతో పాటు ఫొటో, వీడియో గ్రాఫర్లు కలిపి సుమారుగా 1500 మంది వీటి ద్వారా ఉపాధి పొందుతున్నారు. వీరిలో చాలా మందికి ఇదే ప్రధానమైన జీవనోపాధి కాగా, కొందరు మాత్రం ఇతరత్రా పనులు చేసుకుంటూనే ఫొటోగ్రఫీని కొనసాగిస్తున్నారు. కొంత మంది ఫొటోగ్రాఫర్లు మీడియా, సినిమా రంగంలోనూ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుండడం విశేషంగా చెప్పుకోవచ్చు.

ఫొటోగ్రఫీతో వేలాది మందికి ఉపాధి



ఫొటోగ్రఫీ ర ంగం జిల్లాలో వేలాది మందికి ఉపాధి కల్గిస్తోంది. చాలా మంది యువకులు ఫొటో స్టూడియోల ఏర్పాటుతో జీవితంలో స్థిరపడుతున్నారు. ప్రతిభ గల ఫొటోగ్రాఫర్లు సినిమాలు, మీడియా రంగంలోనూ తమ సత్తా చాటుతున్నారు. ఇటీవలి కాలంలో ఉన్నత చదువులు చదివిన వారు సైతం ఫొటోగ్రఫీని వృత్తిగా మలచుకుంటున్నారు. కేవలం స్టూడియోల యజమానులే కాకుండా అందులో పని చేసే వారికి సైతం వీటి వల్ల బతుకుదెరువు దొరుతుతోంది.

-ముక్తార్, తాజ్ ఫొటో స్టూడియో, వికారాబాద్

ఫొటోగ్రఫీకి తగ్గని ఆదరణ



రెండు దశాబ్దాలుగా ఫొటోగ్రఫీ రంగంలో ఎన్నో మార్పులు వచ్చినా ఫొటోగ్రఫీకి మాత్రం ఆదరణ తగ్గడం లేదు. బ్లాక్ అండ్ వైట్ నుంచి డిజిటల్ వరకు ఎన్నో మార్పులు చోటు చేసుకున్నా ఫొటో పట్ల ప్రజల్లో ఆదరణ మరింత ఎక్కువగా పెరిగింది. వివాహాది శుభ కార్యాలు, సభలు, సమావేశాలకు కిందట అంతంత మాత్రంగానే ఆదరణ ఉండేది. ఇప్పుడు ఫొటోగ్రఫీకి ఊహించని విధంగా ప్రాధాన్యం పెరిగింది. ఫొటోగ్రఫీ ద్వారా ఎంతో మంది వివిధ రూపాల్లో ఉపాధి పొందగలుగుతున్నారు.

- ఎం.బసవేశ్వర్, గణేష్ ఫొటోస్టూడియో, వికారాబాద్

సొంత కాళ్లపై నిలబడేందుకు చక్కటి మార్గం



నాకు చిన్నతనం నుండే ఫొటోగ్రఫీ అంటే ఆసక్తి ఉండేది. విభిన్న రకాలైన ఫొటోలు తీయడం చాలా సరదాగా అనిపించేది. తర్వాతి కాలంలో అదే జీవనోపాధిగా మారింది. గత ఐదేళ్లుగా ఫొటోగ్రఫీనే ఉపాధిగా మలచుకున్నా. సొంతంగా ఫొటో స్టూడియోను ఏర్పాటు చేసుకున్నా. ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఎంచక్కా మన కాళ్లపై మనం నిలబడి జీవితంలో పైకి రావడానికి ఇదో చక్కటి మార్గం. దీనిద్వారా నేను ఉపాధి పొందడమే కాకుండా ఇంకొంత మందికి బ్రతుకుదెరువు చూపించగలుగుతున్నా.

- రాఘవ, ఓంకార్ ఫొటో స్టూడియో, వికారాబాద్

క్లీన్ సిటీగా మారేదెప్పుడు.?



‘పట్నం’ నగర పంచాయతీ కార్యాలయం

● ‘పట్నం’ నగర పంచాయతీ పరిస్థితి

● సిబ్బంది కొరత..వాహనాల కొరత

● వనరులకూ ఇబ్బందే..

ఇబ్రహీంపట్నం: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఇబ్రహీంపట్నం నగర పంచాయతీని క్లీన్ సిటీగా మార్చడానికి కృషి చేస్తున్నామని అధికారులు చెప్తున్నా ఇక్కడ సిబ్బందికి కొరతగా ఉంది. ఈ నగర పంచాయతీ పరిధిలో ఇబ్రహీంపట్నం టౌన్, శేరిగూడ, సీతారాంపేట్, ఖనాపూర్, మల్‌షెట్టిగూడ గ్రామాలున్నాయి. నగర పంచాయతీ ఏర్పడి ఐదేళ్లు పూర్తయినా నేటికి పూర్తి స్థాయిలో సిబ్బంది లేరు. కార్యాలయ సిబ్బంది 30 మంది వరకు ఉండాల్సి ఉన్నప్పటికీ కేవలం ఏడుగురు మాత్రమే ఉన్నారు. వీరిలో కమిషనర్, ఏఈ, సీనియర్ అసిస్టెంట్, శానిటరీ ఇన్స్‌పెక్టర్, టౌన్ ప్లానింగ్ అధికారి డిప్యూటేషన్‌పై వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారు. ఇద్దరు బిల్ కలెక్టర్లు, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు ఉండాల్సి ఉన్నా బిల్ కలెక్టర్ ఒక్కరే ఉన్నారు. వీరేగాక పారిశుధ్యం ఇతర పనులకు సంబంధించి మొత్తం 85 మంది సిబ్బందిలో 74 మంది అవుట్ సోర్సింగ్ కింద విధులు నిర్వర్తిస్తుండగా 11 మంది ఫిక్స్‌డ్‌పే, రెగ్యులర్ సిబ్బంది ఉన్నారు. వీరిలో ఐదూళ్లకు పారిశుధ్య సిబ్బంది కేవలం 53 మంది మాత్రమే ఉన్నారు. మురుగు కాలువలు శుభ్రం చేసే సిబ్బంది ఆరుగురున్నారు. డ్రైవర్ల కొరత ఉంది. అదనపు సిబ్బందికోసం పురపాలన పట్టణాభివద్ధి సంచాలకుల అనుమతికోసం నగర పంచాయతీ కౌన్సిల్‌లో తీర్మాణం చేసి లేఖ రాశారు. ఆరు బయట ఎక్కడ పడితే అక్కడ చెత్త పారబోయవద్దని విస్తృత ప్రచారం చేస్తూ చెత్తకోసం స్వచ్ఛ భారత్ కింద ఇంటింటికీ రెండేసి బుట్టలు పంపిణీ చేశారు. ప్రతి నిత్యం వీటిని బస్తీల్లో తిప్పుతూ పంచాయతీ సిబ్బంది చెత్తను సేకరించాల్సి ఉంది. సిబ్బందికి, వాహనాలకు కొరతగా ఉండడంతో కొన్ని కాలనీలకు నాలుగైదు రోజులకోసారి వచ్చి చెత్తను తీసుకెళ్తున్నారు. దీంతో సమస్య మరింత తీవ్రమై దోమలు ప్రబలుతున్నాయ్. గతంలో నగర పంచాయతీకి ఒకే ఒక్క ట్రాక్టరు ఉండడంతో మరో రెండు ప్రైవేటు ట్రాక్టర్లు నెలవారీ అద్దెకు తీసుకుని చెత్త తరలింపుకు వినియోగించారు. గత నెల చివరన అద్దె ట్రాక్టర్లలో ఒకదానిని తొలగించారు. ప్రణాళికంటూ లేనికారణంగా అప్పటి జనాభాను దృష్టిలో పెట్టుకొని భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేశారు. చాలాచోట్ల భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాల్సి ఉంది. బృందావన్ కాలనీ, తిరుమలహిల్స్, గోకుల్ నగర్, వివేకానందనగర్, బాగ్యగనర్ కాలనీ, త్రిశక్తి నగర్, గాంధినగర్ లాంటి చోట్ల భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేయాల్సి ఉంది. క్లీన్ సిటీగా మార్చాలంటే సరిపడా సిబ్బంది, వాహనాలు కావాలి. సమస్యలెక్కువ నిధులు తక్కువగా ఉండడంతో ఆశించినమేర పనులు తీసుకోలేకపోతున్నారు. డంపింగ్ యార్డుకోసం ఆక్టోపస్ పక్కన నాగన్‌పల్లి రోడ్డులో ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు అప్పగించారు. అధునాతనమైన డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు.

చెత్త రోజూ సేకరించాలి



చెత్తను రోజు రోజు సేకరించకపోవడంతో దోమలు ప్రబలుతున్నాయ్. సిబ్బంది కొరత అంటే జనం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సమస్యలను దృష్టిలో పెట్టుకొని బృందావన్ కాలనీలాంటి పెద్ద కాలనీలకు నిధులు ఎక్కువగా కేటాయించాలి. పందుల బెడదకూడా తీవ్రంగా ఉంది. ఇవి బస్తీలను గలీజ్ చేస్తున్నయ్. క్లీన్ సిటీగా మార్చాలంటే ముందు వీటిని టౌన్‌కు దూరంగా పంపే ప్రయత్నం చేయాలి.

- శంకర్‌నాయక్, 11వ వార్డు కౌన్సిలర్

ఉన్నతాధికారులకు లేఖ రాశాం



పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలని పురపాలన, పట్టణాభివృద్ధి సంచాలకులకు లేఖ రాశాం. దీనిపై ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కూడా ప్రత్యేక చొరవ చూపుతున్నారు. గతంలో పంచాయతీ ఉన్న కాలంలో నిధుల కొరత ఇతరత్రా కారణాలవల్ల ఆశించిన మేర పనులు జరుగలేదు. ఇప్పుడు దశలవారీగా ప్రాధాన్యతా క్రమంలో పనులు తీసుకుంటున్నాం. కోటి రూపాయల వ్యయంతో కొత్తగా భవన నిర్మాణం కూడా కొనసాగుతుంది.


- భరత్‌కుమార్, నగర పంచాయతీ చైర్మన్

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. **'LIMIT' కు సరైన కోడ్?**
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. **'ATTENTION' కు సరైన కోడ్?**
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. **'LOVE' కు సరైన కోడ్?**
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. **'UNIT' కు సరైన కోడ్?**
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. **MOVE కు సరైన కోడ్?**
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. **4, 22, 108, 430, 1288, -----------**
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. **8, 3, 2, 3, 10, -------**
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. **10, 9, 20, 57, 232, ---------**
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. **85, 40, 69, 54, 72, 14, 56, ---------**
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. **13, 18, 31, 49, 80, -------**
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. **కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?**



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10
12. **a - c - cb - ab - cab - ba - ca -**
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. **a - c - bc - acda - da - ca - cd**
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. **UZ, OR, IL, EH, -------**
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. **AAZ, BDX, DIT, HPN, -----------**
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. **క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------**
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. **రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------**
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. **ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. **పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?**
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

23. **A కి Z ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. **Q కి K ఏమవుతారు?**
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. **M కి C ఏమవుతారు?**
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. **సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. **ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. **వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?**
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?**


5	9	17
32	63	125
86	171	?

ఎ) 346 బి) 348 సి) 341 డి) 382
30. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) K బి) I సి) E డి) B
32. **గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) G బి) D సి) F డి) E
33. **క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) L బి) H సి) D డి) K
34. **గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) C బి) A సి) K డి) J
35. **కేవలం గాయకులను సూచించే అక్షరం?**
ఎ) B బి) D సి) I డి) A
36. **P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?**
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. **A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి**
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F
39. **FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?**
ఎ) H బి) N సి) R డి) F
40. **ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?**
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. **లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?**
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. **పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?**
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. **కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. **ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 30
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఎఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?


1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫిడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. 'మస్క్యులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కువ బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిఫ్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్
46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్‌ఐసి

కోల్‌కతాలోని ఇఎస్‌ఐసి పీజీఐఎంఎస్‌ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్‌ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..........................
2. SGNI ▸..........................
3. FTLI ▸..........................
4. CPYO ▸..........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..........................
2. వేశంమాస ▸..........................
3. కాగారారం ▸..........................
4. వాదేయంల ▸..........................


చెప్పగలరా?


ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి







స్మైల్ ప్లీజ్



ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?

రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.


టీచర్ : !!!!!!!!!!

రంగులు వేయండి



క్రాస్ వర్డ్

music editing sound reports voice weather sports announce



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1. విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC Cinemas **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR Cinemas Inorbit Mall మాదాపూర్ - 1.40,10.40

PVR Cinemas RK Complex బంజారాహిల్స్ - 10.50,4.10

PVR Cinemas Central Mall పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR Cinemas Froum Mall 11.05,4.20,7.30,10.45

INOX GVK One Mall ఎ/సి - 1.35,4.25,10.15

INOX M.P. Mall Kachiguda కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas Ameerpet అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis Kukatpally ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - Malkajgiri ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis Attapur అత్తాపూర్ 10.20,4.20,7.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 11.15,6.15

శివ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15

షా మల్టీప్లెక్స్ ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

SVC Cinemas **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

Asian GPR Multiplex Kukatpally ఎ/సి - 10.50,4.30,10.20

Asian Cinemas Attapur 10.50,4.30,7.30

Asian Radhika Movieplex Kapra కాప్రా - 10.50,4.25,10.20

Asian Cine Square Uppal 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

Miraj Cinemas ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

BVK Multiplex L.B.Nagar 11.00,2.00,10.20

Asian Cinemas హన్మకొండ - 10.40,4.30,10.25

Geetha Asian నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC Cinemas ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

S2 Cinemas Warangal - వరంగల్ 12.10,3.15,6.25,9.40

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00



శ్రీమయూరి

70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15

లక్ష్మీకళా - మూసాపేట్ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ | ఎంక్యూబ్ - అత్తాపూర్

వెంకట్రామా - వరంగల్ | పవన్ ఎ/సి - నిజామాబాద్ | భువనేశ్వరి - ఐజా
రాజా డీలక్స్ - కరీంనగర్ | సాయికృష్ణ - కోదాడ | కిన్నెరసాని - ఖమ్మం
బృందావన్ - వనపర్తి | అలంకార్ - సూర్యాపేట | శ్రీనివాస - తాండూర్
మహేశ్వరి - మహబూబ్‌నగర్ | శ్రీనివాస - ఆమన్‌గల్ | SSV గణేష్ - షాద్‌నగర్
కృష్ణ ఎ/సి - సత్తుపల్లి | లక్ష్మీ ఎ/సి - శంకర్‌పల్లి

Contact Nos. 9391013613 / 9849051354

నేడే చూడండి



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ - మూసాపేట్
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS PVR INOX BIG Cinemas Cinépolis Cine Planet Asian Geetha Asian Multiplex BVK Cinetown

Contact - 9296509333



శ్రీమయూరి
70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
6.15,9.15

నేడే చూడండి



దేవి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట్ 11.00,2.00
శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 1.00,3.30,8.15,10.45
PVR మాదాపూర్ 11.35,2.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR కూకట్‌పల్లి 11.10,1.50,5.00,7.35,10.50
INOX బంజారాహిల్స్ 11.00,4.40,7.20,10.00
INOX - కాచిగూడ 10.20,5.25,9.50
BIG Cinemas - అమీర్‌పేట్ 11.00,1.50,7.40
BIG Cinemas ఎ/సి - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,2.20,7.55,10.45
Cinépolis - అత్తాపూర్ 11.10,2.00,7.35
Cine Planet ఎ/సి - కొంపల్లి 10.50,4.00,7.40
- దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.20,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,9.15
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.50,7.50
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.40,10.40
ASIAN రాధిక ఎ/సి - కాప్రా 1.50,7.40
MULTIPLEX BVK - ఎల్.బి.నగర్ 11.15,4.45,10.15
ASIAN శ్రీదేవిమాల్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30,6.30,9.30
గంగా మల్టీప్లెక్స్ ఎ/సి - గడ్డిఅన్నారం 2.15,9.15
షెహన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 11.30 AM
స్వప్న ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | శ్రీదేవి 70 ఎ/సి - నిజామాబాద్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం | కృష్ణప్రియ ఎ/సి - కోదాడ
సాయికృష్ణ - కరీంగనగర్ | దుర్గా కళామందిర్ - జగిత్యాల
శ్రీనివాస - మహబూబ్‌నగర్ | విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
BIG Cinemas అమీర్‌పేట్ - 10.20,5.00
BIG Cinemas శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కొంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
BVK MULTIPLEX L.B.NAGAR ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షహెన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్
"విజయ్ దేవరకొండ" నటించిన
YOUTHFUL ENTERTAINER

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

లక్ష్మీకళ - మూసాపేట్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
రాధిక ఎ/సి - కాప్రా
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా ఎ/సి - చింతల్
PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్

లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BVK MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

KFC ENTERTAINMENT

నిధుల కొరతతో జడ్పీ విలవిల

● రూ.540 కోట్లు వచ్చేనా? ● రూ. 5కోట్లకుపైగా లోటు బడ్జెట్ ● నేడే జడ్పీ సర్వసభ్య సమావేశం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలోనే అత్యంత సంపన్న ప్రాంతంగా ఉన్న ఉమ్మడి రంగారెడ్డిజిల్లా విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటోంది. మునుపెన్నడూ లేని విధంగా జిల్లా పరిషత్ నిధుల కొరతతో విలవిలలాడుతోంది. ప్రభుత్వం నుంచి రావాల్సిన సీనరేజ్, టీడీ (బదలాయింపు సుంకం) నిధులు జిల్లాపరిషత్‌కు అందకపోవడంతో జడ్పీ సమస్యలతో సతమతమవుతోంది. జిల్లా పరిషత్ కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోంది. వీటికి నిధులు లేకపోవడంతో అత్యవసర నిధులను సర్ధుబాటు చేస్తున్నారు. ఒక్క వికారాబాద్ జిల్లా పరిధిలోనే సుమారు రెండు కోట్లకుపైగా నిధులు ఇలా సర్ధుబాటు చేశారంటే పరిస్థితి అర్ధం చేసుకోవచ్చు. దీంతో జడ్పీ లోటు బడ్జెట్‌లోకి వెళ్లిపోయింది. చిన్న చిన్న అభివృద్ధి పనులు కూడా చేపట్టలేని స్థితిలో ఉంది. ప్రస్తుతం జడ్పీ సుమారు రూ. 5కోట్లకుపైగా లోటు బడ్జెట్‌లో ఉంది. ప్రతి నెలా ప్రభుత్వం నుంచి సర్ధుబాటు కావాల్సిన సీనరేజ్, టీడీ నిధులు కూడా అందకపోవడంతో ఒక్క పని కూడా ముందుకు వెళ్లలేదు. గత కొన్నేళ్లుగా జిల్లాకు రావాల్సిన వందల కోట్ల సీనరేజ్ నిధులు రావడం లేదు. సీనరేజ్, టీడీ నిధులు ఇప్పట్లో వచ్చే అవకాశాలు కూడా కనిపించడం లేదు. వాస్తవానికి గనులు, ఇసుక, క్వారీల ద్వారా వచ్చే రాయల్టీని రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు కేటాయించాలి. కానీ ఈ మొత్తాన్ని కూడా ప్రభుత్వమే నేరుగా తన ఖాతాలో జమ చేసుకుంటుంది. గత కొన్నేళ్లుగా ఆయా ప్రభుత్వాలు ఇదే తంతు కొనసాగిస్తున్నాయి. అలాగే స్థిర, చరాస్తులు, ఇతర డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ల ఆదాయంలో 1.5శాతం బదలాయింపు సుంకాన్ని (టీడీ) స్థానిక సంస్థలకు బదలాయించాలి. ఇలా వచ్చిన నిదుల్లో 50శాతం మండల పరిషత్‌కు, 25శాతం జిల్లాపరిషత్‌కు, 25 శాతం గ్రామ పంచాయతీలకు ఇవ్వాలి. ఈ నిధులే స్థానిక సంస్థలకు పెద్ద అదరవు అని చెప్పాలి. అయితే వీటిని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తన ఖాతాలో జమ చేసుకుంటుంది. సీనరేజ్, టీడీ నిధులను స్థానిక సంస్థలకు ఇవ్వడం లేదు. గత పదేళ్లలో జిల్లాకు సుమారు రూ. 540 కోట్లకుపైగా సీనరేజ్ నిధులు స్థానిక సంస్థలకు అందాల్సి ఉంది. ఈ నిధులను స్థానిక సంస్థలకు అందచేయాలని కోరుతూ పలు మార్లు జడ్పీ సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపారు. అయినా కూడా ఇంత వరకు అతీగతీ లేదు. దీంతో ఈ నిధులపై ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కన్వీనర్ చింపుల సత్యనారాయణరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల న్యాయస్థానం తీర్పును వెలువరించింది. స్థానిక సంస్థలకు విడుదల చేయాల్సిన ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది. అయినా ఇంత వరకు దీనిపై ఎలాంటి కదలిక లేదు. అలాగే ప్రతి నెలా జిల్లాకు వచ్చే టీడీ నిధులు గత నవంబర్ నుంచి రావడం లేదు. ఇవి దాదాపు రూ.10 కోట్ల వరకు ఉంటాయని అంచనా. ఇవి కూడా ఎప్పుడు విడుదలవుతాయో కూడా తెలియదు. ఇలా ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులకు గండికొట్టడంతో ఆదాయమార్గాలు లేక సతమతమవుతున్నాయి. మరో వైపు నిధుల కొరత కారణంగా పలు అభివృద్ధి పనులు నిలిచిపోయే పరిస్థితి ఉండడంతో జడ్పీపాలకవర్గం అత్యవసర నిధులను వీటికి సర్దుబాటు చేస్తోంది. కార్యాలయ నిర్వహణ, విపత్తుల నిర్వహణ నిధులను ఎలాంటి అభివృద్ధి పనులకు వినియోగించవద్దని పంచాయతీరాజ్ చట్టం చెబుతుంది. కానీ జిల్లా పరిషత్ పాలకవర్గం ఈ నిధులను అంతర్గతంగా ఇతర పనులకు సర్ధుబాటు చేస్తోంది. ఇలా ఒక్క వికారాబాద్ జిల్లా పరిధిలోనే రెండు కోట్లకుపైగా సర్దుబాటు చేశారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు అయిదు కోట్ల రూపాయలకు పైగా నిధులు లోటు ఉంది. సీనరేజ్, టీడీ నిధులు ఇప్పట్లో విడుదలయ్యే అవకాశాలు లేవు. ఈ కారణంగా ప్రతి నెలా లోటు బడ్జెట్ పెరిగిపోతోంది. అత్యవసర నిధులు కూడా ఇతర పనులకు సర్దుబాటు చేయడంతో జడ్పీ పీకల్లోతు కష్టాల్లో ఉంది. నిధుల కొరతపై శనివారం జరిగే జడ్పీ సమావేశంలో చర్చజరిగే అవకాశం ఉంది. జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అధ్యక్షతన శనివారం జరిగే జడ్పీసర్వసభ్యసమావేశానికి మంత్రి మహేందర్‌రెడ్డితో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, అధికారులు హాజరుకానున్నారు. ఈ జడ్పీ సమావేశంలో నిధుల కొరతపై పార్టీలకు అతీతంగా సభ్యులు గళమెత్తాలని భావిస్తున్నారు. నిధులు లేక తమ ప్రాంతాల్లో తిరగలేకపోతున్నామని ప్రజా ప్రతినిధులు వాపోతున్నారు. వీటికి ఈ సమావేశంలోనైనా పరిష్కారం లభిస్తుందో లేదో చూడాలి.

రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేలను నిలదీయండి

ఇప్పటి వరకు ఏం పీకావ్... గెలిచాక ఏం పీకుతావ్ అంటూ ప్రశ్నించండి

రాష్ట్ర జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం

తాండూరు : మన రాష్ట్రం, మన ఉద్యోగాల కోసం విజయదశమి తర్వాత హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని ఎంపీటీ హాల్‌లో తెలంగాణ విద్యావంతుల వేదిక ఏర్పాటు చేసిన జయశంకర్ సార్ స్ఫూర్తి, ఉద్యమ ఆకాంక్షలు, వాస్తవ పరిస్థితులు అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగాల భర్తీ కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. టెట్ నోటిఫికేషన్ వేయడమే తప్పా ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడం లేదని, ఉద్యోగ నియామకానికి సంబంధించి క్యాలెండర్ విడుదలచేయాలని డిమాండ్ చేశారు. ఎన్ని ఉద్యోగాలకు క్లియరెన్స్ ఇస్తారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజల అభివృద్ధి పనులు మరిచిపోయి ఇతర పనులు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాన్ని నిలదీయకుటే డిమాండ్ చేయకుంటే మార్పు రాదని అన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రైతులకు వచ్చే ఏడాది నుంచే ఎకరాకు రూ.4వేలు ఇవ్వాలని నిర్ణయించిందని, ఎన్నికల తర్వాత ఈ స్కీం ఉంటుందో లేదో తెలియని పరిస్థితి అని చెప్పారు. ప్రజాస్వామిక తెలంగాణ అభివృద్ధి చెందాలంటే తెలంగాణ ప్రజలు అభివృద్ధి చెందాలని అన్నారు. రాజకీయాలు అందరికీ ఉపయోగపడేవిగా ఉండాలని పేర్కొన్నారు. ఓట్ల కోసం వచ్చే ఎమ్మెల్యేలను ఇప్పటి వరకు ఏం పీకారు... గెలిచాక ఏం పీకుతారంటూ ప్రశ్నించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరోపోరాటం చేయాల్సి ఉంటుందని ప్రొఫెసర్ జయశంకర్ తనతో ఆనాడే చెప్పారని ఆయన ఆశయం కోసమే తాము మరోపోరాటానికి సిద్ధమయ్యామని చెప్పారు. గ్రామ గ్రామాన జేఏసీలను ఏర్పాటు చేసి వాటిని పటిష్టం చేస్తామని పేర్కొన్నారు. గతంలో నిజాం రాచరిక పాలనను వ్యతిరేకించామని, ఇప్పుడే అదే పరిస్థితి తలెత్తుతుందన్నారు. ప్రభుత్వంలో మార్పులు మనమే తీసుకురావాలన్నారు. అడుగడుగునా అవినీతి, దుర్వినియోగాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వెనుకబడిన వికారాబాద్ జిల్లా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు కావాలని చెప్పారు. ప్రధానంగా పండించే కందిపంట కోసం కంది బోర్డు ఏర్పాటు కావాలని, కృష్ణానది నీరు ఎత్తిపోతల ద్వారా జిల్లాకు అందించాలని, జూరాల నీరు రప్పించాలని డిమాండ్ చేశారు. సిమెంటు కర్మాగారంలో స్థానికులు పనిచేసేందుకు ప్రభుత్వం చట్టం తీసుకురావాల్సిన అవసరం లేదని, జీవో జారీ చేస్తే చాలని అన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గురుజాల రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం కమీషన్లు దండుకోవడమే పనిగా పెట్టుకుందన్నారు. ఉద్యమకారులను కొట్టించిన వారిని మంత్రులుగా కుర్చీల్లో కూర్చోబెట్టారని పేర్కొన్నారు. ప్రశ్నించడం నేరం కాదని, మన బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే దోచుకోవడమే, అవినీతికి పాల్పడటమే అన్న తీరుగా మారిందన్నారు. మిషన్ భగీరథ కింద ఖర్చు పెడుతున్న రూ.42వేల కోట్లు వైద్య విద్య కోసం ఖర్చు పెడితే ఎంతో ఉపయోగపడేదని పేర్కొన్నారు. రాష్ట్ర టీవీవీ ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ సిమెంటు కర్మాగారంలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి టీవీవీ తాండూరు పట్టణ అధ్యక్షుడు పర్యాద రామకృష, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మదన్‌రెడ్డి, బస్వరాజ్, వికారాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహులు, వెంకటరాములు, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి విజయలక్ష్మీ, జిల్లా టీవీవీ గౌరవాధ్యక్షుడు చంద్రశేఖ ర్, వికారాబాద్ జిల్లా జేఏసీ చైర్మన్ సాంబూరు శేఖర్, ఎన్ఆర్ఐ పటేల్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు తాండూరు పట్టణంలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం

కేసీఆర్‌ది కుటుంబ పాలన

● అంతమొందించే సమయం ఆసన్నమైంది ● గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ



హాజరైన కార్యకర్తలు (ఇన్‌సెట్‌లో) ప్రసంగిస్తున్న అరుణ

పెద్దేముల్ : సిరిసిల్లలో ఇసుకమాఫియా రెచ్చిపోతోందని గద్వాల ఎమ్మెల్యే, ఉమ్మడి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ డీకే అరుణ పేర్కొన్నారు. సొంతంగా మంత్రి నియోజకవర్గం ఆశాఖ మంత్రి నియోజకవర్గంలోనే ఇష్టమొచ్చినట్లు మాఫియా ఇసుకను తరలిస్తోంది. అడ్డుకున్న వారిపై దాడులకు దిగుతోంది. ఇది అమానుషం. ప్రతి జిల్లాలో టీఆర్ఎస్ పార్టీ ఇసుకమాఫియాను పెంచిపోషిస్తోందని ఆమె తీవ్రంగా దుయ్యబట్టారు. పెద్దేముల్ మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై టీఆర్ఎస్ పార్టీపై విమర్శల అస్త్రం సంధించారు. తెలంగాణ కేసీఆర్ వల్ల రాలేదని అన్నారు. ఆయన పక్కన కోదండరాం ఉండి ఉద్యమాన్ని నడిపించడం వల్ల వచ్చిందని చెప్పారు. కోదండరాం ఉన్నందున ఆయనతో ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు కదిలివచ్చి సకలజన సమ్మె చేశారని అన్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు. ఇపుడున్న నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కారణం కాంగ్రెస్ చేపట్టిన సంస్కరణల ఫలితమేనని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క యూనిట్ కరెంటు కూడా ఉత్పత్తి చేయడం లేదని చెప్పారు. కేసీఆర్ ప్రజలకు సేవచేయడం మరిచి కుటుంబ పాలన చేపట్టారన్నారు. కుటుంబ పాలన అంతమొందించేందుకు సమయం ఆసన్నమైందని, ప్రజలు ఈవిషయాన్ని ఆలోచించాలని చెప్పారు. కేసీఆర్ అధికారం చేపట్టకముందు చెప్పిన మాటలు, ఇప్పుడు మాట్లాడుతున్న మాటలను కొందరు వాట్సప్‌లలో, యూట్యూబ్‌లలో పెడుతున్నారు. వాటిని మీరు చూసివదిలేయవద్దని అన్నారు. వాటిని సేకరించి గ్రామాల్లో చిన్న చిన్న స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

మననీళ్ళు, మన ఉద్యోగాలు అని తెలంగాణ కోసం ఉద్యమాలు చేస్తే ఈప్రభుత్వంలో అన్ని పనులను ఆంధ్రా కాంట్రాక్టర్లకే అప్పగిస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌పార్టీ ప్రజలను మోసం చేయడమే అలవాటుగా మార్చుకుందని అన్నారు. మోసం చేయకుంటే బతకలేమూ అనే విధంగా తయారైందని చెప్పారు. ఎన్నికలు ముందస్తుగానే వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయని, అందుకోసం అందరు సిద్ధం కావాలని చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని చెప్పారు. రాబోవు ఎన్నికల్లో ధర్మ యుద్ధం జరుగుతుందని, అది తాండూరు నుంచే ప్రారంభమవుతుందని అన్నారు. ఎన్నో ఉద్యమాలు చేసి, ఎంతో కష్టనష్టాలు అనుభవించి తెలంగాణ సాధించుకుంటే ఇపుడు అసలు మనకు తెలంగాణ వచ్చిందా లేదా అనే అనుమానం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమేష్, మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు, నాయకులు నరేష్, రాకేష్, రోహిత్, విశ్వనాథ్‌గౌడ్, ధారాసింగ్, మండలపార్టీ అధ్యక్షులు ఎస్.నారాయణ రెడ్డి, ఉత్తంచంద్, జనార్ధన్‌రెడ్డి, అప్పు, కోట్‌పల్లి అంజయ్య, శోభారాణి, పెద్దేముల్ ఎంపీటీసీ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



తాండూరు పట్టణం నగరేశ్వర దేవాలయంలో గోమాతకు శ్రీమంతం నిర్వహిస్తున్న వాసవీ మహిళా సంఘం ప్రతినిధులు

గోమాతకు సీమంతం

ప్రత్యేకపూజలు చేసిన వాసవీ మహిళా సంఘం

తాండూరు : గర్భంతో ఉన్న గోమాతను(ఆవు)కు శుక్రవారం వాసవి మహిళా సంఘం ప్రతినిధులు సీమంతం చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం నగరేశ్వర దేవాలయంలో మహిళలు గోమాతకు గంగా స్నానం చేయించి కొమ్ములకు గాజులు తొడిగించారు. ఐదు రకాల వంటలు, పండ్లు తినిపించారు. పూజారి దాము పంతులు పుణ్యవచన చదువుతుండగా, మహిళలు గోమాతకు చీరలు కప్పారు. గోమాతకు పూజలు చేశారు. అనంతరం గౌరిపూజ, సహస్రనామార్చన నిర్వహించారు.